# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 28, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




2లో...

# వెళ్లి రావయ్యా.. మళ్లీ రావయ్యా..

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



- ఆటపాటలతో ఆకట్టుకున్న గణనాథుల శోభాయాత్ర
- రాత్రి పొద్దు పోయేవరకు కొనసాగిన నిమజ్జనం

నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా పూజలు అందు కున్న గణపయ్యను ఉత్సాహంగా ఊరేగించారు. శోభాయమానంగా గణనాథులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పురవీధుల్లో భక్తులను కనువిందు చేశాయి. వందలాది గణపతులు ఒకటి తర్వాత ఒకటి వరుస క్రమంలో కన్నుల పండుగగా నిమజ్జనం అయ్యాయి.

వివరాలు లోపలపేజీలో...




# సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

- అక్టోబర్ 28న గుర్తింపు ఎన్నికలు
- ఈ నెల 30న కార్మికుల లిస్ట్ ప్రకటన
- ఎన్నికల షెడ్యూల్‌ను స్వాగతిస్తున్న ఎఐటియుసి, బిఎంఎస్
- II సంఘాలతో జెఎసి ఏర్పాటు, ఎన్నికలు తర్వాత నిర్వహించాలని డిమాండ్
- ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన రిటర్నింగ్ ఆఫీసర్ డి.శ్రీనివాసులు
- మెజారిటీ సంఘాలు వ్యతిరేకించడంతో కార్మికుల్లో అయోమయం

2 లో..

## వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

2లో...



# కేసీఆర్ కుమారుడా.. తెలంగాణకు ఎవరేం ఇచ్చారో తేల్చుకుందామా?

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు ఎందుకు రాకూడదు? కేంద్రం 9 ఏళ్లలో రూ.9లక్షల కోట్లు ఇచ్చిందని, మరీ మీ ప్రభుత్వం ఏం చేసింది? ఇచ్చిన హామీలు ఎందుకు నేరవేర్చడం లేదు? అంతెందుకు తెలంగాణకు ఎవరేం చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా?

- భాగ్యలక్ష్మీ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా?
- మోడీని విమర్శించే అర్హత నీకెక్కడిది?
- మీ తండ్రి లేకుంటే నీ కేరాఫ్ అడ్రస్ ఎక్కడిది?
- డీపీఆర్ కూడా సమర్పించని పాలమూరుకు జాతీయ హోదా ఎట్లా సాధ్యం?
- బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారమే బాపూజీ లక్ష్యం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



2వ పేజీలో...

# సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తురువాయి..





**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికల తేదీని ప్రకటిస్తూ ఎన్నికల నగారా మోగింది. నాలుగు సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సింగరేణి ఎన్నికలకు ఎట్టకేళకు రిటర్నింగ్ ఆఫీసర్ డి.శ్రీనివాసులు బుధవారం నాడు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. అక్టోబర్ 28న తేదీన ఎన్నికలు నిర్వహించాలని ఆయన విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొన్నారు. ఈ నెల 30వ తేదీ శుక్రవారం నాడు కార్మికుల ఓటరు లిస్టును ప్రకటించాలని ఆయన సూచించారు. అక్టోబర్ 3వ తేదీన ఓటర్ లిస్ట్‌పై కార్మిక సంఘాల అభ్యంతరాలు తెలియపరచాలని పేర్కొన్నారు.అక్టోబర్ 4వ తేదీన అభ్యంతరాలపై కార్మిక సంఘాలతో చర్చ జరపాలని నిర్ణయించారు. అక్టోబర్ 5వ తేదీన ఓటరు లిస్టును ప్రకటించాలని, 6వ తేదీన కార్మిక సంఘాలు నామినేషన్ ప్రారంభించాలని తెలిపారు. 7వ తేదీన నామినేషన్ల చివరి తేదీ అని, 9వ తేదీ వరకు ఉపసంహరించుకునేందుకు గడువు ఇచ్చారు. 10వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. అదే రోజు ఎన్నికల్లో పోటీ చేసే కార్మిక సంఘాల పేర్లు కూడా ప్రకటిస్తారు. ఈ నెల 28వ తేదీన ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు ఎన్నిక తరువాత కౌంటింగ్ నిర్దేశిత ప్రదేశాల్లో ప్రారంభిస్తారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) హైదరాబాద్ విడుదల చేసిన షెడ్యూల్‌లో ప్రకటించారు. ఇది ఇలా ఉండగా సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలుగా నమోదు చేయించుకొని, అర్హత గల సంఘాలుగా 15 సంఘాలు గుర్తింపు పొందాయి. ఈ పదిహేను సంఘాల్లో బుధవారం నాడు రిటర్నింగ్ అధికారి సమావేశానికి ఆహ్వానిస్తే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి కార్మిక సంఘాలను ఆహ్వానిస్తే కేవలం ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ రెండు సంఘాలు మాత్రమే హాజరయ్యాయి. మిగతా ఉనికిలో 12 సంఘాలు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ 12 సంఘాలతోపాటు యాజమాన్యం కూడా హాజరు కాలేదు. కాగా, ఈ 12 సంఘాలు కూడా అభిప్రాయాలను తెలియజేస్తూ రిటర్నింగ్ అధికారికి మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారు. సింగరేణి ఎన్నికలు నిర్వహించే ముందు కోడ్ ఆఫ్ డిసిప్లేన్ సవరించాలని, కాంట్రాక్టు కార్మికులకు కూడా ఓటు హక్కు కల్పించాలని, ప్రధానమైన కాలపరిమితి కూడా నిర్ణయించాలని, నాలుగు సంవత్సరాల, రెండు సంవత్సరాలా అనేది కార్మిక సంఘాల అభిప్రాయం మేరకు నిర్ణయించాలని, కార్మికులకు ఓవరాల్ గుర్తింపు కోసం ఒక ఓటు, డివిజన్ వారిగా ప్రతీ కార్మికునికి రెండు ఓట్ల ద్వారా ఇద్దర్ని ఎన్నుకునే ప్రాతిపదికపై కూడా చర్చ జరపాలని, ముఖ్యంగా కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను ప్రజాస్వామ్య యుతంగా ప్రక్షాళన చేయాలని కార్మిక సంఘాలు రిటర్నింగ్ అధికారికి మెయిల్ ద్వారా తెలియపరిచారు.

### తొత్తు సంఘాలకు కార్మికులు గుణ పాఠం చెబుతారు

### - ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలుగా చెలామణి అవుతున్న 12 సంఘాలు యాజమాన్యాలకు అమ్ముడు పోయి తొత్తు వ్యవహరిస్తున్నారని, అక్టోబర్ 28న జరిగే ఎన్నికల్లో తొత్తు యూనియన్లకు సరైన గుణ పాఠం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. ఎఐటియుసి గత రెండు సంవత్సరాల నుంచి టిబిజికెఎస్ కాలపరిమితి ముగిసిందని కోర్టును ఆశ్రయించి ఎన్నికల నిర్వహణకు కార్మికుల్లో ప్రజాస్వామ్య హక్కులు కల్పించడానికి పోరాటం చేస్తుందని, ఈ ఎన్నికల్లో సింగరేణి కార్మికులందరూ ఎఐటియుసికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



కార్మికుల హక్కుల కోసమే సింగరేణి ఎన్నికలు.. బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

సింగరేణి సంస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా కార్మికుల హక్కులను పరిష్కరించాలని గత రెండు దశాబ్దాల కాలంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని, అదే క్రమంలో అక్టోబర్ 28న కూడా సింగరేణిసంస్థలో 7వ సారి ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. సింగరేణి యాజమాన్యంకు అమ్ముడు పోయిన తొత్తు యూనియన్లకు కార్మికులు గుణ పాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, కార్మికులు వారికి తగిన బుద్ధి చెప్పి బిఎంఎస్‌ను గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు యాజమాన్యం తొత్తులుగా గెలుపొందిన టిబిజికెఎస్‌ను వ్యవహరిస్తుందన్న సోదర జాతీయ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య సంఘాలు ఈ రోజు యాజమాన్యంకు వంత పాడటం కార్మిక వర్గాన్నే అవమాన పరచడమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ద్వారా కార్మిక హక్కులను పరిష్కరించాలనుకునే బిఎంఎస్ లాంటి సంఘాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

### ఎన్నికలను వ్యతిరేకిస్తూ॥ సంఘాలతో ఏర్పడిన జెఎసి

సింగరేణి కాలరీస్ సంస్థలో అక్టోబర్ 28న నిర్వహించే ఎన్నికలను ప్రస్తుతం వాయిదా వేసి, కోడ్ ఆఫ్ డిసిప్లేన్ లాంటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ 11 కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడ్డాయి. ఈ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ కార్మిక సంఘాలుగా సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌లో మార్పులు చేసి, రెండు సంవత్సరాల కాల పరిమితితో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యలు పరిష్కరించాకనే సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, సిఐటియు, టిఎన్‌టియుసి, ఐఎఫ్‌టియుసి, ఎఐఎఫ్‌టియు, సింగరేణి గని కార్మిక సంఘం సింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ రీజనల్ సింగరేణి కార్మిక సంఘం, సింగరేణి డ్రైవర్స్, ఇపి ఆపరేటర్స్, అండ్ యుజి ఆల్ ట్రేడింగ్ వర్కర్స్ అసోసియేషన్ తదితర సంఘాలు జెఎసిగా ఏర్పడ్డాయి. ఈ 11 సంఘాలు కూడా సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్పు చేసి, రెండు సంవత్సరాల కాల పరిమితితో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి.

### అసెంబ్లీ ఎన్నికలు జరిగాకనే సింగరేణి ఎన్నికలను నిర్వహించాలి

### - టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి

సింగరేణి సంస్థలో రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాకనే సింగరేణి సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి కోరారు. రాష్ట్రంలో ఒక పక్క శాసన సభ ఎన్నికల ప్రక్రియ జరుగుతుంటే మధ్యాంతరంగా సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికలు నిర్వహించడం యాజమాన్యానికి సజావుగా జరగదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలంటే ఎన్నికల నిర్వహణకు రెవెన్యూ సిబ్బంది, విద్యా శాఖ భద్రతా సిబ్బంది ఈ మూడు శాఖలు కూడా సమన్వయంతో సహకరించాలని ఆయన వివరించారు. ఇప్పటికే కొన్ని జిల్లాల కలెక్టర్లు ప్రస్తుత తరుణంలో సింగరేణి ఎన్నికలకు భద్రతా సిబ్బందిని రెవెన్యూ శాఖను, విద్యా శాఖను సమన్వయ పరిచి, సహకరించలేమని సంకేతాలు ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు కోడ్ ఆఫ్ డిసిప్లేన్ సమస్య పరిష్కరించాలని, ఎన్నికల కాలపరిమితిపై ఒక క్లారిటీ రావాలని తమ సంఘం అభిప్రాయ పడుతుందని ఆయన పేర్కొన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లేన్ లాంటి సమస్య పరిష్కరించి, రాష్ట్రంలో జరిగే శాసన సభ ఎన్నికలు నిర్వహించాక, సింగరేణిలో సజావుగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలని తాము అవసరమైతే హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తామని మిర్యాల రాజిరెడ్డి తెలిపారు.

# వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తురువాయి..

### - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న మినీ స్టేడియం, ఫుట్ పాత్, గ్రంథాలయ నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం ఆయన వేములవాడ పట్టణంలోని మినీ స్టేడియం, ఫుట్ పాత్ నిర్మాణం, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్, సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్రసా ్థయిలో పరిశీలించారు. మొదటగా 5 కోట్ల రూపాయలతో చేపడుతున్న మినీ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పనులు ఆశించినంత వేగంగా జరగట్లేదని, నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసుకొని పనులు వేగవంతంగా పూర్తయ్యేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాక్ ఏర్పాటుకు సంబంధించి హైదరాబాద్‌లో గల అత్యాధునిక స్టేడియాలను సందర్శించి, అదే రీతిలో ఇక్కడ ఏర్పాటు చేసేలా చూడాలని అన్నారు. ఆర్చ్ నిర్మాణం, ఫ్లోరింగ్ తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మల్లారం జంక్షన్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు 2 కోట్ల 37 లక్షల రూపాయలతో ప్రధాన రహదారికి ఇరువైపులా చేపట్టిన ఫుట్ పాత నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని అన్నారు. వచ్చే వారం రోజుల్లోగా తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. చివరగా తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకుల సౌకర్యార్థం 1.45లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ నిర్దేశిత గడువు దసరా పండుగ లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. సందర్శనలో కలెక్టర్ వెంట టిఎస్ ఈడబ్ల్యూఐడిసి ఈఈ అనిత సింగ నాథ్, పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, డిఈఈ తిరుపతి, ఏఈలు తదితరులున్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మొదటి పేజీ తురువాయి..

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజల్వన చేసిన, అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయుల గొప్పతనం, త్యాగాలు మునుముందు తరాల వారికి తెలియజేసి, వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనే త్యాగాలు చేశారని, ఆ స్పూర్తిని మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని ఎమ్మెల్యే అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, పద్మశాలి, బిసి కుల బాంధవులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులటు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, సిబ్బంది, ప్రజలు తదితరులున్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీసీ యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు మాదాసు సంజీవ్ ఆధ్వర్యంలో కొండ ల్మోణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా బైపాస్‌లో గల ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ముఖ్యఅతిధిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి దుంపట మురళి ఆదర్శ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుమారుడా.. తెలంగాణకు ఎవరేం ఇచ్చారో తేల్చుకుందామా?

మొదటి పేజీ తురువాయి..



డేట్, టైం ఫిక్ చేయండని, పాత బస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారి వద్దకు కిషన్ రెడ్డిని ఒప్పించి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా, నువ్వో లేక మీ తండ్రో బమిరంగ చర్చకు సిద్ధమా? ఇదే ఎన్నికల రెఫరెండంగా తీసుకుందామని, నిజంగా కేసీఆర్ కొడుకువే అయితే, నీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే నా సవాల్‌ను స్వీకరించాలని అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ బుధవారం మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రధానిని విమర్శించే కనీస అర్హత కేసీఆర్ కొడుకుకు లేదని మండిపడ్డారు. కేసీఆర్ లేకుంటీ నీకున్న అర్హత ఏందని, మోడీ, కిషన్ రెడ్డిలు నీ లెక్క తండ్రి పేర్లు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని, పదువులు సంపాదించలేదని, తెలంగాణ ఉద్యమాన్ని అడుగడుగునా అవమానించిన మూర్ఖుడివి నువ్వు అని దుయ్యబట్టారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్‌లోని కోతిరాంపూర్ చౌరస్తా వద్ద ఉన్న లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడీయాతో మాట్లాడుతూ.. బాపూజీ సేవలను స్మరించుకున్నారు. అదే సమయంలో కేసీఆర్, కేటీఆర్‌లపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ కొడుకుకు కండకావరమెక్కి ప్రధానిపై మాట్లాడుతున్నారని, సొంత పార్టీ నేతలే ఆయన బాషను చూసి చీదరించుకుంటున్నారని, నీకు నౌకర్లు ఇచ్చే దమ్ములేదని, పరీక్షలు నిర్వహించే దుస్థితిలో ఉన్నవని, పరీక్షలను రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొడుతున్నావని, నిరుద్యోగుల, రైతుల సహా అన్ని వర్గాల పొట్ట కొడుతున్న మీకు ప్రగతి భవన్ దాటి బయటకు అడుగుపెట్టే అర్హత లేదు అని అన్నారు.



సమాచార శాఖ అధ్వర్యంలో

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ నిరంతరం తపించారని, అందరికీ ప్రేరణగా నిలిచారని సమాచార పౌరసంబంధాల శాఖ డైరక్టర్ బి రాజమౌళి అన్నారు. లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతి సందర్భంగా మాసాబ్‌టాంక్‌లోని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలితరం ఉద్యమకారునిగా అందరికీ ప్రేరణగా నిలిచారని కొనియాడారు. అనేక అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ అదనపు డైరక్టర్ నాగయ్యకాంబ్లే, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరావు, జాయింట్ డైరక్టర్ శ్రీనివాసులు, ఆర్ఐఈ రాములు,జయ రామ్మూర్తి, డిప్యూటీ డైరక్టర్ మధుసూధన్,వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హాష్మీ,ప్ర పసాదరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మిలాద్- ఉన్- నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎపి సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు27 ప్రభాతవార్త ప్రతినిధి :** మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సమస్త జనం సంక్షేమాన్ని మహ్మద్ ప్రవక్త ఆకాంక్షించారని జగన్ అన్నారు. మిలాద్ -ఉన్- నబీ ప్రాధాన్యతను ప్రస్తావించారు. కరుణ, సామరస్యత, సోదరభావం పెంపొందించుకోవాలన్న మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళిని ధర్మమార్గంలో నడిపేందుకు స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఇస్లాం సంప్రదాయాలు ఆదర్శ జీవన విధానాన్ని ప్రోత్సహి స్తాయని వ్యాఖ్యానించారు.

‘మిలాద్ ఉన్ నబీ’ సందర్భంగా

## ముస్లింలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** ‘మిలాద్ ఉన్ నబీ’ పండుగ (సెప్టెం బర్ 28)ను పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారని, మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజని సిఎం కెసిఆర్ అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి,కరుణ,ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీ ప్రజల సామాజిక ఆర్థిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాల నిస్తున్నాయని సిఎం తెలిపారు. తెలంగాణలో గంగా జమున తహజీబ్ పరిరక్షణకు తమ కృషి కొనసాగుతూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.

## గేరు మార్చినా ఉపయోగం లేదు

### అన్నిరంగాల్లో రాష్ట్రం సర్వనాశనం

### టిడిపి సీనియర్ నేత కళావెంకట్రావు

**అమరావతి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా వైఎస్సార్సీ అరాచక, దౌర్జన్య,మోసపూరిత పాలన పట్ల ఉగ్రులై నిన్ను భరించలేం జగన్‌రెడ్డీ..అని అంటుంటే... సిఎం జగన్ మాత్రం ‘ఆంధ్రాకు మళ్లీ జగనే ఎందుకు కావాలి’ అనే కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విధ్వంసం, విద్వే షంతో అన్ని రంగాలను నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టారన్నారు.

నిన్నగాక మొన్న ఇండియా టుడే సీఓటర్ నిర్వహిం చిన సర్వేలో వైఎస్సార్సీకి 3 స్థానాలకు మించి రావన్న విషయం బట్టబయలైందని అన్నారు. ఇపుడు 175 స్థానాల్లో గెలుపంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ ప్రజలను మభ్యపెట్టటానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచకాలను, అప్రజాస్వామిక నిర్ణయాలను నిరసిస్తూ వైఎస్సార్సీ శ్రేణులు టిడిపిలోకి చేరుతు న్నారని అన్నారు. సర్పంచ్‌లు టిడిపిలోచేరుతుంటే వారిని కిడ్నాప్ చేయటానికి యత్నించారన్నారు.. రాష్ట్రానికి జగన్ రెడ్డి పాలన ఒక యమగండంగా మారిందన్నారు. ఎందుకు జగన్ ఆంధ్రాకు కావాలో ఆయన చెప్పా లన్నారు. 2.13 లక్షల ఉద్యోగాలను ఇవ్వకుండా యువతను మోసం చేసినందుకా? కమీషన్ల కోసం పరిశ్రమల్ని తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసినందుకా? అని ప్రశ్నించారు.

# గణేశ నిమజ్జనోత్సవాలకు పక్కాగా ట్రాఫిక్ ఏర్పాట్లు

### నేటి ఉదయం ఆరు గంటల నుంచి రేపు ఉదయం పది గంటల వరకు ప్రధాన ఊరేగింపు మార్గాల్లో సాధారణ వాహనాలపై నిషేధం

### ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ప్రాంతాల్లో ఆంక్షలు

### హెల్ప్‌లైన్ కోసం 040-27852482, 8712660600, 9010203626 నంబర్ల ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** జంట నగరాలలో గురువారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు ట్రాఫిక్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నిమజ్జనం రోజున నగరంలోని అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నందున ప్రజలు పోలీసులకు సహకరించాలని సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రటకనలో కోరారు. ప్రతీయేటా జరిగే విధంగా ఈసారి కూడా బాలాపూర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు 19 కిలోమీటర్ల దూరం ప్రధాన ఊరేగింపు వుండగా , ఈ ఊరేగింపు మార్గంలో వున్న చాంద్రాయణగుట్ట, అలియాబాద్, నాగుల్‌చింత, చార్మినార్, మదినా, అఫ్జల్‌గంజ్, మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టి, అంబేద్కర్ విగ్రహం చౌరస్తాల వద్ద ట్రాఫిక్ ఆంక్షలు నిమజ్జనం సమయంలో అమలు చేయనున్నారు. ఇదే సమయంలో సికింద్రాబాద్ నుంచి వచ్చే మరో ఊరేగింపు కర్బలా మైదాన్, కవాడిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ చౌరస్తా, నారాయణగూడ చౌరస్తా, హిమాయత్‌నగర్ చౌరస్తా, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్ వరకు వుండనుంది. దీం తో పాటు తూర్పు మండలం నుంచి వచ్చే ఊరేగింపు రామాంతపూర్, శివం రోడ్ , ఓయు మార్గం, శంకర్‌మఠ్, ఫీవర్ ఆసుపత్రి, బర్కత్‌పురా, నారాయణగూడ, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్‌కు వరకు రానుంది. సైదాబాద్, దిల్‌సుక్‌నగర్‌ల నుంచి వచ్చే మరో ఊరేగింపు నల్లగొండ చౌరస్తా, అంబర్‌పేట్, మూసారంబాగ్, అంబర్‌పేట్ ల మీదుగా నారాయణగూడ వద్ద ప్రధాన ఊరేగింపులో కలవనుంది. పశ్చిమ మండల పరిధిలోని టోలిచౌకి నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు రేతిబౌలి, మొహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్‌డికాపూల్ మీదుగా సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. ఎర్రగడ్డ నుంచి వచ్చే మరో ఊరేగింపు పంజాగుట్ట, ఖైర తాబాద్, లక్‌డికాపూల్, సచివాలయం మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వద్ద ప్రధాన ఊరేగింపులో చేరనుంది. పశ్చిమ మండల పరిధిలోనే గల మంగల్‌హాట్ , సీతారాంబాగ్, గోషామహల్ నుంచి వచ్చే ఇంకో ఊరేగింపు మోజంజాహీ మార్కెట్ వద్ద పధాన ఊరేగింపులో కలవనుంది. కాగా నిమజ్జనం తిలకించేందుకు వచ్చే వారు అత్యవసర స మయాల్లో హెల్ప్‌లైన్ కోసం ఏర్పాటు చేసిన 040-27852482, 8712660600, 9010203626 నంబర్లకు ఫోన్ చేయాలని కొత్వాల్ ఆనంద్ కోరారు. నిమ జ్జనం రోజున సందర్శకులు సొంత వాహనాల్లో కాకుండా మెట్రో రైలులో ప్రయాణించడం మంచిదని ఆయన తెలిపారు. నిమజ్జనం కోసం పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీ సులను నియమించారు. వీరంతా 24 గంటల పాటు విధుల్లో వుండేలా ఏర్పాట్లు చేశారు. ఇక నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని కొతా ్వల్ కోరారు. ఇక నిమజ్జనం రోజున ఊరేగింపు జరిగే మార్గాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం ఉదయం పది గంటల వరకు సాధారణ వాహ నాలకు అనుమతి వుండదు. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలలో గురువారం ఉదయం ఆరు గంటల నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఆంక్షలు అమలు చేయనున్నారు. పరిస్థితులను బట్టి ఈ ఆంక్షలను ముందుగానే తొలగించడం లేదా పొడిగించడం చేస్తారు. ఇక శంషాబాద్ విమానాశ్రయానికి వె ళ్లేవారు, అక్కడి నుంచి వచ్చే వారు ట్యాంక్‌బండ్ పరిసరాలలోని మార్గాలకు బదులు వేరే మార్గాలను ఎంచుకోవాలని కొత్వాల్ కోరారు. దీంతో పాటు సికింద్రాబాద్ రై ల్వే స్టేషన్‌కు వెళ్లేవారు అక్కడి నుంచి వచ్చే వారు నిమజ్జన ఊరేగింపు మార్గాలు కాకుండా వేరే మార్గాలలో వెళ్లాలని కమిషనర్ కోరారు. కాగా ట్యాంక్‌బండ్‌లో నిమజ్జ నం కోసం వచ్చే వాహనాలు నిమజ్జనం ముగిసిన తరువాత నెక్లెస్ రోడ్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్, ఖైరతాబాద్ చౌరస్తా, తెలుగుతల్లి విగ్రహం, గోషాల, బండ మైసమ్మ, ఇందిరా పార్క్ ప్రాంతాల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.

### ట్రాఫిక్ మళ్లింపు వివరాలు

ఇక నిమజ్జనం సందర్భంగా దక్షిణ మండల పరిధిలో కేశవగిరి, ఓల్డ్ కర్నూల్ రోడ్, ఇంజన్‌బౌలి, సిటీ కాలేజి వరకు వాహనాలు అనుమతిస్తారు. తూర్పు మండల పరిధిలో చంచల్‌గూడ చౌరస్తా, మూసారాంబాగ్ చౌరస్తా, తోప్‌ఖానా చౌరస్తా, ఏఆర్ పెట్రోల్ బంక్, సెంట్రల్ జోన్ పరిధిలో చాపెల్ రోడ్, స్కైలైన్ రోడ్, కవాడిగూడ మార్గంలో గల పలు ప్రాంతాలలో ఆంక్షలు వుంటాయి. ఉత్తర మండల పరిధిలో నెక్లెస్ రోడ్‌లో వాహనాలను పూర్తిగా అనుమతించరు. అంతర్ రాష్ట్ర వాహనాలను ని మజ్జనం రోజున 30 గంటల పాటు జంట నగరాలలో అనుమతించరు. ఈ వాహనాలు అవుటర్ రింగ్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాల్సి వుంటుంది. అంత రాష్ట్ర, సిటీ ఆర్టీసీ బస్సులు తమకు కేటాయించిన ప్రాంతాల నుంచే రాకపోకలు సాగించాల్సి వుంటుంది. ప్రైవేటు బస్సులు కూడా ఈ నిబంధనలను పాటించాల్సి వుంటుంది.

### పార్కింగ్ కేంద్రాల వివరాలు...ఆర్టీసి బస్సుల మార్గాలు

కాగా నిమజ్జనం కోసం వచ్చే సందర్శకులు తమ వాహనాలను ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్, ఎంఎంటిఎస్ స్టేషన్, ఎన్టీఆర్ స్టేడియం, లోయర్ ట్యాంక్‌బండ్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, రంగారెడ్డి జిల్లా జెడ్‌పి కార్యాలయం, నిజాం కాలేజి, బుద్ద భవన్, గోసేవా సదన్ వద్ద నిలిపేందుకు అనుమతిస్తారు. కాగా ట్యాంక్‌బండ్ వద్ద ని మజ్జనం కోసం వచ్చే వాహనాలు తిరుగు ప్రయాణంలో డిబిఆర్ మిల్స్, కవాడిగూడ, ముషీరాబాద్, విద్యానగర్‌ల మీదుగా వెళ్లాల్సి వుంటుంది.




### ఆయా ప్రాంతాల్లో నిమజ్జనానికి ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల వివరాలు

సంజీవయ్య పార్క్, జలవిహార్, పివి నరసింహారావు మార్గ్, రాజన్న బావిల వద్ద బేబీ పాండ్స్ ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఎన్టీఆర్ స్టేడియం, ఐ మాక్స్ థియేట ర్, మారెడ్‌పల్లి, చిలకలగూడల వద్ద గ బల్దియా గ్రౌండ్స్, అంబర్‌పేట్ ప్లే గ్రౌండ్స్, ఆజాద్‌నగర్, మూసారాంబాగ్ కృష్ణ తులసినగర్ పార్క్, కుల్సుంపురా, నాం పల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లలో పోర్టబుల్ రబ్బర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. దీంతో పాటు సైదాబాద్‌లోని ఏక లవ్య నగర్, గౌలిపురాలోని బతుకమ్మబావి, పివి నరసింహ రావు ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 54 వద్ద, చింతల్‌బస్తీ, గుడిమల్కాపూర్‌లోని అన్నపూర్ణ దేవాలయం, థోబీఘాట్. ఎన్టీఆర్ స్టేడియం, అంబర్‌పేట్ డంపింగ్ యార్డ్, చిలకలగూడ మున్సిపల్ స్టేడియంలలో ఎగ్జావేషన్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశా రు. వీటిని కూడా ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనం కోసం వాడుకోవాలని కమిషనర్ ఆనంద్ కోరారు.

# ఒవైసి, బిజెపి కారణంగానే మతఘర్షణలు

### కాళేశ్వరంలో రూ. 49 కోట్ల అవినీతి కాగ్ ధ్రువీకరణ

### రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

**హైదారాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో మతఘర్షణలకు ఓవైసి, బిజెపి కారణమని అసదుద్దీన్ తండ్రి సలావుద్దీన్ బిజెపి నేత ఆలె నరేంద్ర లు కారణమని తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో మతసామరస్యం రెచ్చగొట్టింది వీళ్ళిద్దరు అని ఆయన అన్నారు. కాళేశ్వరంలో 49వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కాగ్ ధృవీకరణ చేసిందని మధుయాష్కీ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నీతి నిజాయితీ కలిగిన పార్టీ అని ఆయన పేర్కొన్నారు. విభజన చట్టంలో హైదరాబాద్ రాజధాని చేర్చింది కాంగ్రెస్ పార్టీ కారణంగానే అని ఆయన అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి బిఆర్ఎస్ నివాళ్ళు అర్పించలేదు. కెటిఆర్ సతిమణి ఎక్కడనుంచి వచ్చింది అని ఆయన ప్రశ్నించారు. ఏటా 2లక్షల ఉద్యోగాలు ఇస్తాము నిరుద్యోగ భృతి చెల్లిస్తాము రాహూల్ గాంధీ వరంగల్ సభలో పెట్టినట్లు రెండు లక్షల రూపాయల అప్పు ప్రతిఒక్కరికి మాఫీ చేస్తాము అని ఆయన ఖరాఖండిగా తెలిపారు.

## ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన ఈషాసింగ్ టీమ్‌కు సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 27:** చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్ 2023లో మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్(షూటింగ్)లో తెలంగాణ బిడ్డ ఈషా సింగ్ టీం స్వర్ణ పతకం సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ టీం 1759 పాయింట్లతో భారత్‌కు గోల్డ్ మెడల్ సాధించి,టీమ్ స్పిరిట్‌ను చాటిందని సిఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలు చేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ,అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకరులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సిఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి,తెలంగాణ ఖ్యాతిని జగద్వితం చేయాలని సిఎం ఆకాంక్షించారు.

# మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోంది

### హక్కుల సంఘం సీనియర్ నేత ప్రొ.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** మణిపూర్‌లో రాజ్యమే హింసను ప్రేరేపిస్తోందని, హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని పౌర హక్కుల సంఘం సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆరోపించారు. సమస్యలను పరిష్కారించాల్సిన ప్రభుత్వాలే హింసకు పూనుకున్నాయని, క్రిష్టియన్లు, హిందువుల మధ్య ఘర్షణలను సృష్టించాయని ఆరోపించారు. బుధవారం ఎస్ఎస్ఎస్‌లో రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థలో సంక్షోభం నెలకొనడం వల్లనే మణిపూర్‌లో అల్లర్లకు కారణమని, మణిపూర్‌లో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకోవాలని, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఎడిటర్స్ గిల్డ్‌పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, జి.నారాయణరావు, సీనియర్ నాయకుడు డి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు బాధ్యత వహించాలన్నారు. ప్రజల మధ్య వైరుధ్యాలను పరిష్కారించాల్సిన న్యాయ స్థానాలు మణిపూర్ ప్రజల మధ్య చిచ్చురేపుతున్నాయని ఆరోపించారు.



మణిపూర్‌లో పర్యటించిన సందర్భంగా తీసిన ఫొటోలను ప్రదర్శిస్తున్న హరగోపాల్ తదితరులు

## బిసిలకు కాంగ్రెస్ 60 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

### మాణిక్‌రావు ఠాక్రేకు జాజుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో బిసిలకు 60 సీట్లు కేటాయించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను కోరారు. ఈమేరకు బుధవారం పలువురు బిసిసంఘాల ప్రతినిధులతో కలిసి గాంధీభవన్‌లో ఠాక్రేతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో బిసివాదం బలంగా ఉన్న నియోజవర్గాలు, అభ్యర్థుల బలాబలాలపై ఠాక్రేకు వివరించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బిసిలకు 60 సీట్లు కేటాయిం చడంతోపాటు కర్ణాటక తరహాలో ఇక్కడ కూడా బిసి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చేసిన ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను తెలంగాణలో కచ్చి తంగా అమలు చేయాలని ప్రతి ఉమ్మడి జిల్లాను యూనిట్‌గా తీసుకుని టికెట్లు కేటాయించాలన్నారు.



అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధవారం ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

# బిఆర్ఎస్ ఆరిపోయే దీపం..



బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

- కెసిఆర్ ప్రభుత్వాన్ని పాతరేసే రోజు దగ్గరలోనే..
- కుమ్మెరలో రైతు ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
- ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** కేసీఆర్ పాలన ఆరిపోయే దీపమని, కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టే రోజు అతి దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ ఎన్నికల నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన పాలమూరు జిల్లాలో పర్యటించారు. భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ వద్ద బీజేపీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లాజి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆయన కొడుకు కేటీఆర్ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ప్రధాని నరేంద్రమోడీని నైతిక విలువలు లేకుండా విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడడానికి కేంద్రంలో బీజేపి సర్కార్ పుణ్యమేనని స్పష్టం చేశారు. బీజేపి సహకారంతో అధికారం చేపట్టిన కేసీఆర్ నేడు నోటికి అడ్డుఅదుపూ లేకుండా మాట్లా డుతున్నాడని విమర్శిం చారు. మోడీ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో భారతదేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. జీ-20దేశాల శిఖరాగ్ర సమావేశాలు సమర్థవంతంగా నిర్వహించి, చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి పంపి భారత విజయపతాకాన్ని ఎగురవేయింపజేసిన ఘనుడు, మహామేధావి ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వట్టెం రిజర్వాయర్ భూ నిర్వాసితుడైన కుమ్మెర గ్రామానికి చెందిన అల్లాజికి ఎకరాకు రూ.2లక్షలకు పరిహారం నిర్ణయిస్తే ఆవేదన చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, కానీ ఇది ప్రభుత్వ హత్య అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడైనా రూ.2లక్షలకు ఎకర పొలం దొరకడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి భూ సేకరణ అవసరమే కానీ వాటికి ఆర్భాటాలు చేసేందుకు భూమిని సేకరించడం న్యాయం కాదని, స్థానిక ఎమ్మెల్యే అధికారులు న్యాయ స్థానాన్ని కూడా మోసం చేశారని ఆరోపించారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి బాధిత కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు.

రైతుల ఆత్మహత్యలకు కారణమైన కల్వకుంట్ల పాలనకు చరమగీతం పాడాలని, రూ.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి రాష్ట్రం వెళ్లిపోయిందని, నిధులు లేక నిలిచిపోయిన అమలు కానీ పథకాల పేరిట ఆశ చూపి మరోసారి గద్దె నెక్కేందుకు దొర సిద్ధమయ్యారని,దీనిని తెలంగాణ ప్రజలు గమనించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోవద్దన్నారు. ఈటల వెంట జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీప్‌చారి, ఎగ్గని నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కొండ మణెమ్మ, నాగేష్, సతీష్ మాదిగ, సుధాకర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం

### ఎపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**మంగళగిరి, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొదలు పెట్టిన నగరవనాలన్నీ వచ్చే ఎన్నికల్లోపు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లా దాన్ని అందించేందుకు 20హెక్టార్ల విస్తీర్ణంలో అటవీశాఖ నిర్మించిన నూతన ఏకో పార్క్‌ను బుధ వారం ఉదయం రాష్ట్ర ఎనర్జి,ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వినూ త్నంగాపట్టణాలకు దగ్గరలోఉన్న అటవీ ప్రాంతంలో ఆహ్లాదకర నిర్మాణాచే చేసి వాటికి నగరవనాలని పేరు పెట్టడం జరుగుతుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్, కామారెడ్డి కార్యాలయం
నిట్ నెం.16/DB/HD/KMR/R&B/2023-24 తేది: 25-09-2023
కామారెడ్డి (R&B) డివిజన్‌లో నిర్వహణ గ్రాంట్‌లో (5 పనులు మరియు నాన్-ప్లాన్ క్రింద (3) పనులు మంజూరైన (8 నం.లు) పనులకు టెండర్‌లు కోరుతున్నారు. మొత్తం ధర 8 పనులకు :రూ.74.00 లక్షలు. ప్రారంభ తేదీ 29.09.2023 నుండి 07.10.2023కు ప్రమరణ తేదీ నుండి (7) రోజులు అందుబాటులో ఉంటుంది. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B)
DIPR.No. 1826-DP/CL/Advt/1/2023-24 తేది: 27.09.2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనములశాఖ
'ఇ'ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నం.15/1 నుండి 8/TS/TO/EE/R&B/MBD/2023-24, తేదీ: 22.09.2023.
పనుల సంఖ్య(08). మొత్తం ECV : అంచనా ధర (రూ.లక్షలలో): 63.28. బిడ్ డాక్యుమెంట్‌ల యొక్క జారీ: 26.09.2023 మ.3.00గం. నుండి 03.10.2023 మ.3.30గం.ల.కు. బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 03.10.2023 మ.3.30గం.ల వరకు. టెండర్లు తెరచు తేదీ: 03.10.2023 సా.4.00గం.ల తరువాత. ఫోన్ నెం.08719-240716. తదుపరి వివరాలు @https://tender.telangana.gov.in చూడవచ్చును.
సం/-. జిల్లా రోడ్లు మరియు భవనముల శాఖాధికారి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), మహబూబాబాద్
DIPR.No.1841-DP/CL/Advt/1/2023-24 తేదీ: 27.09.2023

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ వచ్చే వరకు నిరంతర ఉద్యమాలు చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీయని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతి సందర్భంగా పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయ్యే వరకు తనకు ఎలాంటి పదవులు వద్దని శపథం చేసిన మహోన్నత వ్యక్తియని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిననిబద్ధత కలిగిన రాజకీయవేత్తయన్నారు. బాపూజీని తెలంగాణ యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడువాలన్నారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్‌లతో పాటూ పలు పార్టీలకు చెందిన నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అనీల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, పెండెం గణేష్, దాసరి రాజశేఖర్, ప్రసాద్,



నవీన్‌లతో పాటూ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, అన్నదానం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముగ్గుల పోటీలు, బుధవారం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు, వినాయకుని ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకాలు చేపట్టారు. అందంగా ముగ్గులు వేసిన ముగ్గురు విద్యార్థులకు డీఎస్పీ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని ప్రారంభించారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ముక్కెర చంద్రశేఖర్, మల్లికార్జున్, రాజు, సత్యారావు, శ్రీనివాస్, వరదాం, నవీన్‌లతో పాటూ పలువురు పాత్రికేయులు, పలు పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని కోరుట్ల కోర్టు ఆవరణలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం 108 ప్రసాదాల నైవేద్యం వినాయకునికి సమర్పించారు. అనంతరం ఉత్సవ కమిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

### నవతరం యూత్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని నవతరం యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవతరం యూత్ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నేతలతో ఆర్డీవో సమావేశం

**రామగిరి-ప్రభాతవార్త**



మంథని ఆర్డీవో హనుమా నాయక్ మంథని నియోజకవర్గ స్థాయి రాజకీయ పార్టీ నేతలతో బుధవారం జెఎన్‌టియూ మంథని లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని 288 పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని వారు ఆదేశించారు. తెలంగాణ లో మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో శాంతియుతంగా ఎన్నికల నిర్వాహణకు రాజకీయ నేతలు సహకరించాలని, ఏమైనా అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుంటే తమ దృష్టికి తెవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిఎస్పి, సిపిఎం నాయకులు పది మండలాలకు సంబందించిన తాహశీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ఎస్ఎంపిపై అవగాహన కార్యక్రమం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఓపెన్ కాస్ట్ ఆఫ్ లోడింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు ఎస్ ఎంపిపై అవగాహనకై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య ఆర్జీ 2 ఎస్ఎంటిసిలో ఈ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆఫ్ లోడింగ్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఓపెన్ కాస్ట్ మైన్‌లో ఆఫ్ లోడింగ్ ఆపరేషన్‌లో జరిగే పని విధానాలను, వాటిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా డిజిఎం ఎస్ఎంటిసి ఎకెకె శర్మ మాట్లాడుతూ ప్రాణం విలువను వివరిస్తూ పని స్థలంలో ప్రమాద కారకాలను గుర్తించి నిర్దేశించిన విధి విధానాలను అనుసరిస్తూ సురక్షిత పని స్థలాలను వృద్ధి పరిచే దిశగా సహకరించాలని కోరారు.

# రెండవసారి వినాయక లడ్డు కైవసం చేసుకున్న ఎంపిటీసి

**రామగిరి-ప్రభాతవార్త**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో పలు వార్డులలో వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. ప్రతి వినాయక మండపంలో లోని కమిటి వారు వినాయకుని చేతిలో తొమ్మిది రోజులు లడ్డూను పెట్టి చివరి రోజు లక్కీ డ్రా లేదా వేలం పాట వేస్తారు. ఈ సందర్భంలో బాగంగా గణేష్ నగర్ లోని వినాయక మండపం వద్ద గత సంవత్సరం మరియు ఈ యేడాది కూడా వినాయకుని చేతిలోని లడ్డూని లక్కీ డ్రా పద్ధతిలో తీశారు. అందరు ఆశ్చర్యపోయే విదంగా గత యేడాది మరియు ఈ యేడాది కూడా ప్రస్తుత ఎంపిటీసి తీగల స్వప్న, సమ్మయ్య దంపతుల కుమార్తె కు రెండు సార్లు లడ్డూ రావడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. విషయం తెలిసిన ఎంపిటీసి దంపతులు డప్పు చప్పుళ్లతో మండపం నుండి ఇంటి వద్దకు లడ్డూని తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటీసి మాట్లాడుతూ ఆ భగవంతుని కృప నామీద ఉన్నందునే రెండు సార్లు లడ్డూ గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రతి వాడలో ఎలాంటి కార్యక్రమాలు జరిగిన తప్పకుండా తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు.

# బిజెపి మండల అధ్యక్షుని పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కోడెం వెంకటేష్ తండ్రి కోడెం రాజనర్సయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బుధవారం ముత్తారం మండల బిజెపి అధ్యక్షులు పెయ్యల కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికిపూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబాన్ని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట బిజెపి నాయకులు అమ్ము శ్రీనివాస్ ఉన్నారు.

## కోరుట్ల వార్త



# పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**




వంట కార్మికుల పెండింగ్ బిల్లులను, వేతనాలను చెల్లించాలని కోరుతూ స్థానిక జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులను, పెంచిన గౌరవవేతనం రూ. 3వేలు చెల్లించాలన్నారు. గత 8రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెన్నవేని దశరథం, హన్మంతు, భాగ్య, పద్మ, లక్ష్మీ, గంగు, పరమేశ్వరి, నర్సు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంఘీభావం

తమ కనీస హక్కులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గత వారం రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సరిగా వేతనాలు చెల్లించక వారి బిల్లు సరిగా రాకపోవడంతో అప్పుల పాలౌతున్నారన్నారు. కార్మికులకు రూ. 18వేల కనీస వేతనం ఇస్తూ గ్యాస్ తదితర నిత్యావసర సామాగ్రినంత ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# షెడ్ నిర్మాణానికి భూమిపూజ

**కోరుట్ల, ప్రభాతవార్త**



దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలో శ్రీదుర్గా దేవాలయ ఆవరణలో శాశ్వత షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం శాశ్వత సభ్యులు, చందాదారులతో సమావేశం నిర్వహించి, ఆలయంలో హన్మాన్ విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు, డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని జువ్వాడి కృష్ణారావు సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వేతనంతో ఎక్కువ సేవలందిస్తున్న ఆశా వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని, కనీస హక్కులు రూ. 18వేలు ఇవ్వాలని, 5లక్షల ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు తిరుమల గంగాధర్‌గౌడ్, ఎలేటి మహిపాల్‌రెడ్డి, నయీం, ఖయ్యూం, వసీం, నర్సయ్య, విజయ్‌లతో పాటూ ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ అందరివాడు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా పరితపించిన తొలితరం ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణ అంగడి బజార్లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అందరివాడని,మలి దశ ఉద్యమ సమయంలో కెసిఆర్‌కు ఒక దిక్సూచీలా బాపూజీ నిలిచారని,కొండా లక్ష్మణ్ బాపూజీ పేర మీద హర్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.జగిత్యాల పట్టణంలో ఉన్న సహకార సంఘానికి నిధులు మంజూరు చేశామని,ఆస్తుల పరిరక్షణ కోసం కట్టుబడి ఉన్నామని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ పనిచేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికి ఆదర్శంగా ఉందని,జిల్లా సంఘాలకు సైతం స్థలం కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు అడవాల జ్యోతిలక్ష్మణ్,అల్లే గంగసాగర్,అనుమల్ల జయశ్రీ,అనుమళ్ల కృష్ణా చారి, రాము,జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, పట్టణ అధ్యక్షులు గౌరి శ్రీనివాస్,నాయకులు గాజంగి నందయ్య,ఒల్లాల గంగాధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి



**సిఐటియు రాష్ట్ర నాయకులు ముకుందరెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి యూనియన్లతో చర్చించి సమానపనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ముకుంద రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం కలెక్టరేట్ ఎదుట 17వ రోజు సమ్మెచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. అనంతరం వంటా వార్పులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల సమ్మె నేటికి 17వ రోజుకు చేరిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చించాలని సమస్యను పరిష్కరించాలని కోరారు.కనీస వేతనం 26 వేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కో కన్వీనర్ ముదుగం రాజలింగం, అంగన్వాడీ టీచర్లు సరిత,స్వప్న, శారద,కళావతి, గంగజమున,జ్యోతి, సౌజన్య, మమత, రజిత,పద్మలతో పాటు టీచర్లు,ఆయాలు ఉన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్‌లేట్స్ దానం చేసిన పిఎంపి వైద్యుడు శివకుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుంజపడుగు గ్రామానికి చెందిన త్రివేణికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ ప్లేట్‌లేట్స్ అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనార్ కోసం వెతుకుతూ భారతి బ్లడ్ బ్యాంకులో సంప్రదించగా రాంపూర్ గ్రామంలో పిఎంపిగా ప్రాక్టీస్ చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న మిత్రుడు శివకుమార్‌కు సమాచారం అందించగానే రాంపూర్ నుండి బ్లడ్ బ్యాంకుకు వచ్చి ప్లేట్‌లేట్స్ ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో ప్లేట్స్ లేట్స్ దానం చేసిన శివకుమార్‌కు,పేషెంట్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.బ్లడ్ బ్యాంకు సిబ్బంది,స్నేహితులు అభినందించారు.

## ఇబ్రహీంనగర్,తిరుమలాపూర్ గ్రామాల పేర్లు మారుస్తూ జీవో

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఇబ్రహీంనగర్‌ను శ్రీరాములపల్లి గ్రామంగా,తిరుమలాపూర్‌ను మల్లన్నపేట గ్రామంగా పేర్లు మారుస్తూ జీవో జారీకాగా,ఆయా గ్రామ ప్రజల తరుపున పేరు మార్పుటకు కృషిచేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు,సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జై బోలో గణేష్ మహారాజ్‌కి జై రంగ రంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమం

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా శ్రీ గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగింది. బుధవారం రోజున సాయంత్రం జన్నారం మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా పూజలు అందుకున్న శ్రీ విఘ్నేశ్వర భగవానుడు ఈ రోజు చివరి రోజు పూజలు అందుకొని భక్తుల సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిమజ్జనానికి బయలుదేరి వెళ్లారు. నిమజ్జన కార్యక్రమంలో భక్తులకు నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ గెలవాలని గణనాథునికి పూజలు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గ ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని బిఆర్ఎస్ నాయకులు ముత్తారం మండలం రామక్రిష్టాపూర్ (ఇప్పలపల్లి) గ్రామంలోని గణాథుని వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చన, అభిషేకం చేసి, పుట్ట మధూకర్ దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని, మంథని నియోజక వర్గ ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. అలాగే ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం కావాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్, కెసిఆర్ సేవా దళం ముత్తారం మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి హరీష్, నాయకులు బిరుదు శ్రీకాంత్, తూముల ప్రణీత్, సంతోష్, శ్రీకాంత్, రాకేష్, రాజయ్య పాల్గొన్నారు.

## కవితకు కృతజ్ఞతలు చెప్పినటిబిజికెఎస్ నేతలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి చరిత్రలోనే కార్మిక వర్గానికి అత్యధికంగా లాభాల వాటా 32శాతం సిఎం కెసిఆర్‌తో మాట్లాడి ఇప్పించిన టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యతో కలిసి ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐయిలి శ్రీనివాస్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో వారు కల్వకుంట్ల కవితను కలిసి, బొకే అందజేసి కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట నాయకులు దేవా వెంకటేశం, కొత్త సత్యనారాయణ రెడ్డి, గౌతం శంకరయ్య, అనిల్ రెడ్డి ఉన్నారు.

# జగిత్యాల వార్త



## నిధుల దుర్వినియోగంపై షోకాజ్ నోటీసు?

**-జీవన్‌రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బాబితాపూర్ గ్రామంలో వివిధ పనుల్లో జరిగిన రూ.11,08,148/- దుర్వినియోగంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం విచారణ చేపట్టారు.పిఆర్ విభాగం అధికారులు చేపట్టిన విచారణలో రూ.11,08,148/- పనులపై అభ్యంతరాలను వ్యక్తం చేశారు.ఇదే నివేదికను కలెక్టర్‌కు సమర్పించగా 15 రోజుల్లోగా దుర్వినియోగమైన నిధులను పంచాయతీ ఖాతాలో జమచేయాలని లేకుంటే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోరాదంటూ కలెక్టర్ ఆ గ్రామ సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిసింది.

## రూ.1.62 లక్షలు పలికిన వెలమ సంఘం గణపతి లడ్డు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పద్మనాయక వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలోని లడ్డు వేలం వేయగా రూ.1.62 లక్షలు పలికిందని ఆ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేశ్వర్ రావు, వేణుగోపాల్ రావులు తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో గత కాలంగా క్రమం తప్పకుండా వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నామన్నారు.సంఘ సభ్యుల సహకారంతో ప్రతిఏటా వైభవంగా గణపతిని ప్రతిష్టించుకొని ఘనంగా నిమజ్జనం చేస్తున్నామన్నారు.ప్రతిసారిలాగే ఈ సారి లడ్డును వేలం వేయగా రాంపూర్ గ్రామానికి చెందిన చెన్నమనేని సుశీలబాబు-కృష్ణభారతిల కుమారుడు పౌరవ్‌బాబు రూ.1.62 లక్షలకు పొందారన్నారు.అలాగే వెలమ సంక్షేమ మండలి ప్రత్యేక అవసరాలకై కొండపల్కల రామచందర్‌రావు దంపతులు రూ.1 లక్ష ఇచ్చారని వీరికి సహకరించిన కొండపల్కల సుమన్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.సభ్యుల సహకారంతో ఈ సారి ప్రతిరోజు అన్నదానం చేపట్టామని ఇదే తరహాలో అందరి సమిష్టి కృషితో వెలమ సంక్షేమ మండలి అభివృద్ధికి కృషిచేస్తామని అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేశ్వర్‌రావు,వేణుగోపాల్‌రావులు తెలిపారు.

## జివిఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్




వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వ్యాపారవేత్త గండ్ర విష్ణువర్ధన్‌రావు నూతనంగా ఏర్పాటుచేసిన జివిఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జివిఆర్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,జెడ్పిటిసి బి.సుధారామస్వామి,స్థానిక సర్పంచ్ మెరుగు మురళీగౌడ్,బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్,సింహాచలం జగన్,పెద్దూరి భరత్,మూగల సత్యం,గాజుల సతీష్,ఏలేటి కృష్ణారెడ్డి,బండమీది ముత్తయ్య,బీడారి తిరుపతి,రాజేశ్వర్‌రెడ్డి, గోలి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా...బొజ్జ గణపయ్యా

**-ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలతో పాటు గ్రామాల్లో వినాయక నిమజ్జనోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా తొమ్మిది రోజుల పాటు వేడుకలు జరిగాయి. కుల యువజన సంఘాల ఆధ్వర్యంలో, ఆలయాల్లో, యూత్ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజైన బుధవారం మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమవ్వగా చావిడి చౌరస్తా, మార్కెట్‌రోడ్, పాత బస్టాండ్ మీదుగా జాతీయ రహదారి గుండా బడ్ డిపో నుండి మహాలక్ష్మి ఆలయం వద్ద గల వట్టివాగు వరకు కొనసాగింది. అక్కడ మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా వినాయక విగ్రహాలను వట్టివాగు వరకు కొనసాగింది. అక్కడ మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా వినాయక విగ్రహాలను వట్టివాగులో నిమజ్జనం చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ఉదయం వేళలలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ర్యాలీలో వస్తున్న వినాయకులకు, మండ నిర్వహకులకు, భక్తులకు ఘన స్వాగతంపలికారు. ప్రత్యేక వాహనాల ద్వారా వినాయక విగ్రహాలను శోభయాత్ర నిర్వహించగా కోలహలం నెలకొంది. యువకులు, కుల సంఘాల సభ్యులు, చిన్నారు, ఇలా వయోభేధం లేకుండా ప్రతి ఒక్కరు నిమజ్జన ఉత్సవాల్లో పాల్గొని డప్పుచప్పుల మధ్య ర్యాలీ కొనసాగింది. కాగా పట్టణంలో నిమజ్జనోత్సవం



సందర్భంగా జిల్లా ఎస్పిభాస్కర్ ఆదేశాల మేరకు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఐ లక్ష్మినారాయణ పర్యవేక్షణలో మెట్‌పల్లి, మల్లాపూర్,ఇబ్రహీంపట్నం ఎస్సైలు శ్యామ్‌రాజ్, శ్యాం కుమార్, నవీన్, ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయా వార్డుల కౌన్సిలర్లు, అన్నివిభాగల అధికారులు, పట్టణ ప్రజలుపాల్గొన్నారు.

# తెలంగాణాలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

**-టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




తెలంగాణాలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని టిపిసిసి ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తుక్కుగూడ విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ డిక్లరేషన్ చేసిన ఆరు పథకాలతో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ పథకాల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.2500ల, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, అలాగే రైతు భరోసా,రైతులకు, కౌలు రైతులకు ప్రతిసం.రూ.15వేల పంట పెట్టుబడి కూలీలకుసం.నికి రూ.12వేల సాయం అందిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణానికి రూ.5లక్షల సాయం, అలాగే విద్యార్థులకు రూ.5లక్షల విద్యాభరోసా , ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ సూ ్కల్‌లు, రూ.4వేల చొప్పున పెన్షన్, రూ.10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకాలను అమలు చేసి అండగా కాంగ్రెస్ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, మైనార్టీనాయకులు ఎఆర్ అక్బర్, కల్లెడ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అప్పగించవద్దు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇప్పటికే ఎన్నో పనులతో శతమతమవుతున్న పంచాయితీ కార్యదర్శులకు అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనులుఅప్పజెప్పవద్దని ముందస్తుగా మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ ప్రభకు, ఎంపిఒ కృపాకర్‌కు బుధవారం పంచాయితీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో సమావేశాలు, వైకుంఠదామాలు, ప్రేరిగేషన్ షెడ్, చెత్త నిర్వహణ, బిఎల్‌ఓల నిర్వహణ, డ్రైడే ఇలా ఎన్నో విదులు నిత్యం నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నామని ఇంకా అదనంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనులు అప్పజెప్పవద్దని ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షుడు గురుడు శ్రీకాంత్, రాకేష్, రాణి,దివాకర్, వినయ్, సరిత, రమేష్, మనోజ్,తదితరులు పాల్గొన్నారు.



# వెళ్ళిరావయ్యా...గణపయ్య

**-భక్తిశ్రద్ధలతో కొనసాగిన నిమజ్జనం**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, ఫకీర్ కొండాపూర్, యామాపూర్, వేముల కుర్తి, అమ్మక్కపేట్, డబ్బా, ఎర్రాపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూర్ గ్రామాల్లో బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. వినాయక ఉత్సవ కమిటిలు ప్రత్యేక వాహనాలలో స్వామి వారిని సిద్ధం చేసి గ్రామాల్లోని పుర వీధులగుండా ఊరేగింపుగా భజన సంకీర్తనలతో మంగళహారతులతో గోదావరి నది సమీపంలోని చెరువులలో నిమజ్జనం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువకులు, కమిటి నిర్వహకులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ పద్మ శాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా వద్ద ఉదయం 10గంటలకు ఈ వేడుకలను చేపట్టారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్ ఈసందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ఆశయ సాధన కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బిసి వర్గాలు ఒక తాటిపైకి వచ్చి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు విజయ చంద్రశేఖర్, కనుకుంట్ల మల్లేశ్వరీ, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, కోశాధికారి సింగం ప్రకాష్, ఉపాధ్యక్షులు చిట్టి మహేష్, శ్రీరాముల సత్యనారాయణ, దువ్వ శ్రీనివాస్, సత్యనారాయణ, కుంట తిరుపతి, చంద్రయ్య, రామక్రిష్ణ, సంపత్, లింగమూర్తి, రాజేందర్, బైరి శ్రీనివాస్, పులి చంద్రశేఖర్, శంకర్, వడ్నాల కళావతి తదిరతులున్నారు.

# బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కోడెం వెంకటేష్ తండ్రి కోడెం రాజనర్సయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొని రాజ నర్సయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంసి డైరెక్టర్లు వోడ్నాల రాజు, పప్పు చంద్రమౌళి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నీరటి రవి, మాజీ గ్రామ అధ్యక్షులు తోటపల్లి రవీందర్, నాయకులు మూసుకుల సమ్మయ్య తదితరులున్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రచారం

**- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటి కన్వీనర్ అజ్మతుల్లా హుస్సేన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అరు గ్యారంటిలను హామిలను ప్రజలకు తెలియజేస్తు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటి కన్వీనర్ అజ్మతుల్లా హుస్సేన్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రచార కమిటి కన్వినర్ హుస్సేన్ మాట్లాడుతూ నిధులు నియమాకాలు కోసం పోరాటాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ సాధించుకుంటే నియంతణ పరిపాలన జరుగుతుందని అరోపించారు. హైదరాబాద్‌లో ఈ నెల 17న సోనియగాంధి తెలంగాణ ప్రజల కోసం అరు గ్యారంటిల పథకం అమలు చేయడం జరిగిందని అన్నారు. కర్ణటకలో గ్యారంటి పథకాలను తీసుక వచ్చినట్లు తెలంగాణలో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500,సిలిండర్ 500 అందించే లక్ష్యంగా మహాలక్ష్మి పథకం, రైతులకు,కౌలు రైతులకు,కూలిలకు ఉపయోగ పడే విధంగా పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మాజి పిసిసి అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు, ప్రచార కమిటి సభ్యుడు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మాజి డిసిసి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్, చుక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతర కృషి

**సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని,దాంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి విషయంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మంత్రి పర్యటించి జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి పలు అభివృద్ధి పనులను చేపట్టారు. మండలంలోని రాయ పట్నం గ్రామంలో రూ.40 లక్షల విలువచేసే సీసీరోడ్డు నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. మండలంలోని పెద్దనకులపేట, దుబ్బల గూడెం,కొసునూరు పల్లె, తీగల ధర్మారం గ్రామంల్లో రూ.6 కోట్ల భయంతో అభివృద్ధి పనులు చేపట్టగా వాటిలో సీసిరోడ్డు నిర్మా ణాలు, మున్నూరుకాపు సంఘ భవనం, గ్రామ పంచాయతీ భవ నాన్ని ఆయన ప్రారంభించారు. మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని కమలాపూర్ గ్రామంలో రూ.1.10 కోట్ల వ్యయం తో నిర్మించనున్న సిసిరోడ్లు, మున్నూరు కాపు సంఘ భవనం,గౌడ సంఘ భవనం నిర్మాణాల కోసం శంకుస్థాఫన చేశారు.ఈ సందర్భంగా మంత్రి గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని,దాంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి కార్య క్రమాన్ని ఏర్పాటు చేసి,ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పిం చేందుకు కృషి చేయడం జరిగిందని అన్నారు.అలాగే ధర్మపురి లోని ఎస్‌హెచ్ గార్డెన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మపురి



నియోజకవర్గంలోని మైనార్టీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ధర్మపురి క్షేత్రాన్ని సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని,ప్రతిపక్ష నాయ కులు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు.అభివృద్ధిని చూసి ఆదరించాలని,దాంతో భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.చివరగా ధర్మపురి లోని ఎస్‌హెచ్ గార్డెన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజక వర్గంలోని మైనార్టీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,బారాసా ప్రజా ప్రతినిధులు,నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యనిధి ఓరియంటేషన్ కార్యక్రమానికి విశేష స్పందన

**- రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ తానయ్య**

కరీంనగర్, ప్రభాతవార్త:

కరీంనగర్, ఆదిలాబాద్ పాత జిల్లాల పరిధిలో బుధవారం స్థానిక ఉద్యోగ భవిష్యనిధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పిఎఫ్ మీ ముంగిట ఓరియంటేషన్ కార్యక్రమానికి రెండు జిల్లాల పరిధిలో విశేష స్పందన లభించినట్లు రీజనల్ కమీషనర్ తానయ్య తెలిపారు. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భవిష్యనిధిలో ప్రావిడెంట్ కార్మికులు, పెన్షనర్లు సభ్యులు వారికి ఉన్న అనుమానాలను అధికారులు నివృత్తి చేసారు. భారత ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలో పనిచేస్తున్న వారికి భవిష్యనిధి సౌకర్యం కల్పించి వారికి భరోసాగా నిలబడాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, ఇప్పటికి వేలాదిగా ఉన్న ప్రావిడెంట్ ఫండ్‌గా ఉన్న కార్మికులకు కొన్ని రకాల ఫాంల నింపే విధానం ప్రత్యేక్షంగా తెలుసుకున్నారని తానయ్య అన్నారు. ఔట్‌రిచ్ ప్రొగ్రాం ద్వారా ఒకే రోజు కరీంనగర్, వేములవాడ, పెద్దపల్లి, మంచిర్యాల, కొమురం భీం అసిఫాబాద్, తిరియాని, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో భవిష్యనిధిపై కార్మికులకు ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రావిడెంట్ ఫండ్ అర్గనైజేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, నోడల్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో హజరైనట్లు తెలిపారు.




రాజన్న సిరిసిల్ల వార్త



# 17వ బెటాలియంలో కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియంలో లక్ష్మణ్ బాపుజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం కొండ లక్ష్మణ్ బాపుజి జయంతి సందర్భంగా చిత్రపటానికి బెటాలియం కమాండెంట్ శ్రీనివాస్ రావు పులమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అచార్య కొండ లక్ష్మణ్ బాపుజి పోషించిన పాత్ర మరువలేనిదని నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన బాపుజి 1952 తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండ లక్ష్మణ్ తర్వాత 1967,1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు. 1957,60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటి స్పీకర్ బాధ్యతలు నిర్వర్తించారు అని తెలిపారు. 1969 తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మంత్రి పదివికి రాజినామ చేసిన నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్, శైలజ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్‌దాస్ గణేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

నగ్రామ పంచాయితి ఉద్యోగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యాదర్శి గణేష్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితి కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించక పోతే అక్టోబర్ 2 నుండి మళ్లి నిరవధిక సమ్మెను చేయడం జరుగుతుందని అన్నారు. గత 34 రోజుల గ్రామ పంచాయితి కార్మికుల సమ్మె నేపథ్యంలో రాష్ట్ర జేఏసిని చర్చలకు పిలిచి మంత్రి దయాకరావు మాట తప్పడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయితి కార్మికులతో పాటు అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికులను చైతన్య పరిచి బిఆర్‌ఎస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా కార్మికుల ఐక్యత చాటుతామని గత ఆరు నెలలుగా వేతనలు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లిచాలని అన్నారు. ఈ ధర్నలో జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, సిఐటియి జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలలో అన్నదానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని వినాయక మండపలలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, సత్యనారయణ వ్రతలతో పాటు మండపలలో నిత్య అన్నదానం కార్యక్రమాలు నిర్వహిం చారు. అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం 75వ వార్షి కోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంను విగ్రహ దాత గడ్డం వెంకటస్వామి,బిఆర్‌ఎస్ నాయకులు బొల్లి రాంమ్మోహన్ ప్రారంభించారు.సుభాష్ నగర్‌లో వినాయక మిత్ర మండలి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంకు ముఖ్య అతిథిలుగా బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు,మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం చక్రపాణి ప్రారంభించారు.మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం చీటి నర్సింగరావును శాలువతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సామల సుప్రియ, శ్రీనివాస్, దివ్య, లలిత,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జై జై గణపయ్యా... బై బై గణపయ్యా





- వెళ్లిరావయ్యా... మళ్లీ రావయ్యా.. అంబరానంటిన నిమజ్జనం సంబరాలు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** యావత్తు భారతదేశంలో పల్లెలు మొదలుకుని పట్టణాల వరకు గణేష్ నవరాత్రులను జరపని ఊరు ఉండదు అంటే అతిశయోక్తి కాదు.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గతంలో కంటే ఈ యేడు గ్రామాగ్రామాన పట్టణాలలో సైతం గణేషుని విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పిల్ల పాపాలతో పవిత్రంగా పూజించారు. తొమ్మిది రాత్రుళ్ల గడిపి, 10వ రోజులో అడుగుపెట్టడంతో పట్టణాలలో, గ్రామాలలో కులమతాలకు అతీతంగా పెద్దలు, చిన్నలు భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలు నిర్వహించారు. పులిహోర, పాయసాలు, ఇతరత్ర ప్రసాదాలు తయారుచేసి మంటపాల నిర్వహణకు ఆర్థికంగా సహాకరించిన వారి ఇండ్లకు వెళ్లి దేవుని ప్రసాదాలు అందించారు. సాయంత్రం 4గంటల నుండి ఇటు పట్టణాలలో, అటు గ్రామాలలో సర్వంగా సుందరంగా అలంకరించిన ట్రాక్టర్లు, టాటా ఏసీలు, ఐ షేర్ బండ్లపై సుందరంగా అలంకరించి, డిజె సౌండ్స్‌తో గణనాథులు ఘనంగా వీధి వీధి తిరుగుతూ గడప గడపకు వినాయకులు నీరాజనాలు అందుకున్నారు. హుజురాబాద్, జమ్మికుంట మండలాలలో అట్టహాసంగా బాజా బజంత్రిలు చిన్నారుల వేషధారుణ నృత్యాలతో ప్రజలను ఏంతగానో ఆకట్టుకున్నాయి. జమ్మికుంట గాంధీచౌక్, హుజురాబాద్ అంబేద్కర్ చౌక్, కమలాపూర్ బస్టాండ్, ఇల్లందకుంట రాములోరి ఆలయం, వీణవంక ఆర్టీసీ బస్టాండ్‌లలో భారతీయ జనతా పార్టీ, ఏబివిపి, వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలకు స్వాగతాలు పలికారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐదు మండలాల పరిధిలో హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదు మండలాల అధికారులు, సిబ్బంది అటు పట్టణాలలో, ఇటు గ్రామాలలో భారీ భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. జమ్మికుంటలో నాయిని చెరువులో నిమజ్జనానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నిమజ్జనాలు చేసారు. హుజురాబాద్‌లో స్థానిక కేసి కెనాల్‌లో నిమజ్జనానికి మున్సిపల్ చైర్మన్ గందె రాధిక ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు. మిగతా మండలాలలో, గ్రామాలలో స్థానిక చెరువులలో, కుంటలలో వినాయక నిమజ్జనాలను భక్తిశ్రద్ధలతో జై జై గణపయ్యా... బై బై గణపయ్యా.. అంటూ నిమజ్జనాలు జరిపారు.

**జోష్ నింపిన లడ్డు వేలం పాటలు..** వినాయక నిమజ్జనం సందర్భంగా చివరి రోజు పట్టణాలలో, గ్రామాలలో మండపాల వద్ద నవరాత్రులు పూజించిన వినాయకుని చేతిలోని లడ్డులను మండపాల నిర్వహాకులు వేలం పాటలు నిర్వహించడంతో జోష్ పల్లెల్లో, పట్టణాల్లో నిండిపోయింది. ఒక వెయ్యి 116 రూపాయలతో ప్రారంభమైన వేలం పాటలు, అంతుచిక్కని స్థాయిలో బుధవారం రాత్రి ఇంక ప్రధాన కూడళ్ల వద్ద పెద్ద సంఖ్యలో లడ్డు వేలం పాటలు ఒకటోవ సారి.. రెండోవ సారి.. మూడోవ సారి.. అంటూ వేలం పాటలు ధరలు అంబరాన్నంటాయి. రాత్రి 9గంటల వరకు ఇంకా నియోజకవర్గంలో వినాయక నిమజ్జనాలు జరుగుతూనే ఉన్నాయి.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ

- వారి సేవలు భావితరానికి అందించే దిశగా ప్రభుత్వ చర్యలు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ స్వాతంత్ర్య సమయయోధుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు స్మరించుకుంటు, ఆయన సేవలను భావితరాలకు అందింప దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉజ్వల పార్కు ఎక్స్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావం కొరకు విరోచితంగా కృషి చేసిన ఆయనకు సముచిత గౌరవాన్ని అందించే దిశగా జిల్లా కేంద్రంలో జిల్లా ముఖద్వారం ప్రారంభంలోని చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రైసిని ప్రతి పదిసంవత్సరాలకు ఒక సారి ఆధార్ కార్డుతో అప్ డేట్ చేసుకోవాల్సి ఉన్నందున విదేశాలలో, ఇతర ప్రదేశాలలో పనుల కొరకు వెళ్లిన వారికి ఇబ్బందులు లేకుండా రేషన్ కార్డు దారుల్లో ఒక్కరికి కూడా ఎటువంటి నష్టం వాటిల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుని, కార్డుదారులకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, నగర మేయర్ వై.సునీల్ రావు, కరీంనగర్ ఆర్డిఒ కె.మహేశ్వర్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చేనేత జౌళీ శాఖ ఏడీ సంపత్, సుడా చైర్మన్ జివి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో బోధన

- రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కె తారకరామారావు
- పండుగ వాతావరణంలో డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాల ప్రారంభోత్సవం
- లబ్దిదారులకు పట్టాలు పంపిణీ





**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో 378 డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాలకు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుతుంటే నా గుండె గర్వంతో ఉప్పొంగిపోతుందన్నారు. సమైక్య రాష్ట్రంలో చెరువులు ఎడారులుగా తలపించేవని, నేడు ఏ చెరువు చూసినా నిండు కుండను తలపిస్తున్నాయన్నారు. నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును నింపాలని ఈ ప్రాంత ప్రజలు మండల కేంద్రం నుండి హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రిని కలిసేందుకు వెళ్లిన రోజులు ప్రాంత ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అప్పటి పాలకులు మొక్కుబడిగా శిలాఫలకం వేసి చేతులు దులుపుకునేవారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక నర్మాల ప్రాజెక్టు 365 రోజులు నిండు కుండలా ఉంటుందన్నారు. కూడవెల్లి నుంచే కాకుండా 9వ ప్యాకేజీ ద్వారా నర్మాల డ్యాంను నింపనున్నట్లు తెలిపారు. స్వరాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామీణ నియోజకవర్గాలను అభివృద్ది చేశారన్నారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు 73వేల కోట్లు జమ చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు బీమా, సకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. 9 ఏళ్లలో మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ది పర్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో చెరువులను అభివృద్ది చేయడంలో పాటు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మండల కేంద్రంలో కెజీ టు పీజీ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 13.5 కోట్లతో లింగన్నపేట-గంభీరావుపేట మధ్య హై లెవల్ వంతెనాకు శంకుస్థాపన చేస్తున్నట్లు వచ్చే వర్షాకాలంలో దీనిని పూర్తి చేస్తామన్నారు. నర్మాలలో మరో రెండు హై లెవల్ వంతెనలకు నిర్మిస్తామన్నారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న గంభీరావుపేటను తిరిగి మున్సిపాలిటీగా చేస్తామన్నారు. మండల కేంద్రంలోని పాత పంచాయతీ స్థలంలో రూ. 3 కోట్లతో అధునాతన మార్కెట్‌ను నిర్మిస్తామన్నారు. రూ. 3 కోట్లతో లక్ష్మీపూర్ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 640 గుడిసెలు, 432 రేకుల షెడ్లు, 907 శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారికి మొత్తం 1967 మందికి ప్రథమ ప్రాధాన్యతగా గృహలక్ష్మి పథకం కింద నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బ్రతికి ఉన్నన్నాళ్లు సిరిసిల్ల నియోజకవర్గానికి సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. అప్పటి పూర్తి మాయమాటలు చెప్పి ఓట్లు అడుగడానికి వచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దని అన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. మండల పరిధిలోని లింగన్నపేట, కోళ్లమద్ది, నర్మాల గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంత్రి ప్రారంభించారు అదేవిధంగా కొత్తపల్లి గ్రామం డబుల్ రోడ్డుకు మంజూరయిన సీఆర్ఆర్ నిధులు రూ. 5 కోట్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో పూర్తయిన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పబ్ కలెక్టర్ కిమ్యానాయక్, నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు బంధు చైర్మన్ గడ్డం నర్సయ్య, ఆర్డీవో ఆనంద్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ గంగయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కటకం శ్రీధర్ పంతులు, చైతన్య, అక్కపల్లి సరళ, ఎనుగు కేశవరావు, ఎడబోయిన రాజు, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయలతో ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, లబ్దిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రంథాలయ నిర్మాణాన్ని వేరే చోటకి మార్చాలి

- కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల నేతల వినతి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం కట్టించాలని, గ్రంథాలయ నిర్మాణాన్ని వేరే చోటకి మార్చాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ముజమ్మిల్ ఖాన్‌కు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్‌లు వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళ్యాశాల కూల్చి, దాని స్థానంలో గ్రంథాలయాన్ని నిర్మించాలని తప్పుడు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఇది సరైంది కాదని అన్నారు. కళాశాల జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి, దాని స్థలంలో కొత్త భవనం కట్టించి, ఈ జిల్లాలోని పేద విద్యార్థులకు చదువును అందించాలని డిమాండ్ చేశారు. కళాశాల జోలికి వస్తే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, నవీన్, విజ్ఞాన్ తదితరులున్నారు.



# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిపితో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు బాపూజీ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణన బాపూజీ స్వాతంత్ర సమరయోధులను, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు చేసిన పోరాటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని, అంతేకాకుండా తెలంగాణలో ఏర్పాటు చేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి వారిని గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు సి.రాజు(పరిపాలన), ఎ.లక్ష్మీనారాయణ (శాంతిభద్రతలు), ఏవో మునిరామయ్య, ఏసీపీలు జి.వినయ్‌కుమార్ (సిసిఆర్‌బి), సి.ప్రతాప్(ఏఆర్), సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ ఇన్స్పెక్టర్, ఐటీ సెల్ ఇంచార్జ్ జె.సరిలాల్, ఆర్ఐలు సురేష్, రజనీకాంత్, కుమారస్వామి, శేఖర్ బాబు, శ్రీధర్ రెడ్డి, సీపీఓ కార్యాలయ సెక్షన్స్‌కి చెందిన సూపరింటెండెంట్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రైతు ఆదాయ పెంచే కిసాన్ గ్రామీణ మేళా లక్ష్యం


- పి.సుగుణాకర్‌రావు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారతదేశ జనాభాలో 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివాసం కలిగి ఉన్నారని, అందులో 50 శాతానికిపైగా వ్యవసాయమే వారి జీవనాధారంగా బ్రతుకుతున్నారని, వారి ఆదాయం పెరగనిదే దేశ సమగ్ర అభివృద్ధి జరగదనే భావనతో రైతు గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతికై కిసాన్ గ్రామీణ మేళ నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ అధ్యక్షులు పొల్సాని సుగుణకార్ రావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి, కిసాన్ గ్రామీణ మేల పోస్టర్, కరపత్రములను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 9,10,11తేదీలలో కరీంనగర్‌లోని పద్మ నాయక కళ్యాణ మండపం ఆవరణలో కిసాన్ గ్రామీణ మేళ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్నబోయిన ఓదేలు, గడ్డం నాగరాజు, బేతి మహేందర్ రెడ్డి, ఆనంద్, బ్రహ్మం, మొలుగూరి కిషోర్, కామరపు నరహరి, జితేందర్, శ్రీనివాస్, ప్రదీప్, జేడీ భగవాన్, తిరుపతి, రమేష్, శ్రీరాములు, మోహన్, సంపత్‌లు పాల్గొన్నారు.

## కులరహిత సమాజంకై ఉద్యమిద్దాం

- పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భారతదేశంలో నిచ్చెన మెట్ల కులవ్యవస్థ నిర్మూలనకై ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పులే స్థాపించిన సత్య శోదన్ 150వ కుల నిర్మూలన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే కులం రద్దు కావాలని, మనషులందరూ సమానమని, దోపిడీ వ్యవస్థ రద్దు కోసం పోరాటం చేశారని, ఆయన ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు. కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, నవీన్ అఖిల్, శ్రీనాధ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణన బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన పాత్ర గణనీయం అని అన్నారు. అలాంటి మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ సిబ్బంది సరిత రెడ్డి, మల్లయ్య, రాజమల్లయ్య, గౌతమి, పవన్, లక్ష్మీ, సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా కలెక్టరేట్‌లోని గణేష్ మండపంలో చివరి రోజు పూజలు



**కరీంనగర్ ప్రభాతవార్త:** గణేష్ చవితి నవరాత్రుల సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో చివరి రోజు కావడంతో అధ్యాత్మికతను సంతరించుకుంటు కన్నులపండువగా జరిగిన గణేష్ పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్‌లతో పాటు కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారులు అధికారులకు, సిబ్బందికి, పాలనయంత్రాంగానికి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం నిమజ్జనం కొరకు విగ్రహాన్ని తరలించడం జరిగింది.

## జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన అంతర్జాతీయ, జాతీయ పోటీలలో అవార్డులు పొందిన పారమిత హెరిటేజ్ స్కూల్ విద్యార్థులకు బుధవారం వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాధించిన అద్భుతమైన విజయాలకు గుర్తింపుగా పాఠశా చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా సమక్షంలో విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రాము, పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు లలిత్ మోహన్ సాహు, శివరామ కృష్ణ, శ్రేయ బెనర్జీ, జితుమణి శర్మ పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీలో పర్యావరణ గణపతి నిమజ్జనం

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో నెలకోల్పిన మట్టి గణపతి నిమజ్జనోత్సవం పర్యావరణం హితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రమణరావు, డైరెక్టర్ బిజయలక్ష్మి పాల్గొన్నారు. గత పది సంవత్సరాలుగా పాఠశాలలో మట్టి గణపతులను ప్రతిష్టించి, పూజలు నిర్వమించి విద్యార్థులకు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యతను కల్పించడానికి తమ వంతు కృషి చేస్తున్నమని రమణరావు తెలిపారు. నిమజ్జనాకికి ముందు విద్యార్థులు రెండు గ్రూపులుగా చేరి గణపతి భజనలు చేశారు. పాఠశాల ఆట స్థలంలో కృత్రిమంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక నీటి తొట్టిలో మట్టి వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దాండియా నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అల్ఫోర్స్ గణనాధుల నిమజ్జనం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శ్రీ విఘ్నేశ్వర నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగ బ్రాహ్మణుల మార్గదర్శకమున నిర్వహించడం జరిగిందని, స్వామివారికి ప్రీతికరమైన పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని వివిధ గణేష్ మండపాలలో నిర్వహింపబడిన నిమజ్జన పూజకు, లడ్డు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై, మాట్లాడుతూ.. చివరి రోజున స్వామివారికి పూజకార్యక్రమాలు నిర్వహించి, నిమజ్జనోత్సవాన్ని కోలాటల నడుమ, డప్పు చప్పుల మధ్య చూడముచ్చటైన నృత్యాలతో ప్రేరేపించే భజనలతో స్వామివారిని గంగామాత ఒడికి(కొత్తపల్లి చెరువులో) మంగళాహారతి ఇచ్చి వివిధ రకాల పుష్పాలను సమర్పించడం జరిగిందని చెప్పారు. స్వామి వారి శుభాశీస్సులు అందరి మీద, ప్రతి ఒక్కరు స్వామివారిని రెట్టింపు భక్తితో ఆరాధించి సకల కోరికలను నెరవేర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎల్‌ఈడీ బల్బుల తయారీపై వర్క్‌షాప్



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంటు ఆధ్వరనంయలో ఎల్‌ఈడీ బల్బులు తయారీ మీద రెండు రోజుల వర్క్ షాపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుతోపాటు వృత్తి విద్య పట్ల శ్రద్ధ వహిస్తూ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకొని స్వయం ఉపాధికి బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి నారెడ్డి సత్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెనుమంట్ర అరుణ, వర్క్ షాప్ రిసోర్చ్ పర్సన్ సెన్సార్ మల్లేశం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్‌కుమార్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డిఎస్ చక్రవర్తి, జి.శ్రీధర్‌రావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, అనుగుల చంద్రశేఖర్, రాధా కిషన్ పాల్గొన్నారు.

## భగవతిలో గణేశ నిమజ్జనోత్సవం

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని భగవతి పాఠశాలలో నవరాత్రోత్సవ పూజలను గనంగా నిర్వహించి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా పూర్తిచేయడం జరిగింది. నిమజ్జనోత్సవంలో భాగంగా గణేశునికి పూజా కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణరావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో నిర్వహించి గణనాధుడికి ఘనమైన వీడ్కోలు పలికారు. విద్యార్థులు భగవతి, గణపతి టీములుగా భజన కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. గణనాధునికి వీడ్కోలు పలికే సందర్భంలో విద్యార్థులు తమ నృత్య గానాలతో అలరింపజేశారు.



# అక్రమ లే అవుట్లపై రిజిస్ట్రేషన్ కమీషనర్, జనరల్‌కు ఫిర్యాదు

**- రాష్ట్ర పిసిసి కమిటీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట పట్టణ ప్రాంతాలలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ల శాఖ నిబంధనలకు విరుద్ధంగా వందల సంఖ్యలో అక్రమ లే అవుట్లు, ప్లాట్లు విక్రయిస్తూ, అడ్డదారిలో ఒకే ఇంటినెంబర్‌పైన 58గుంటల భూమిని ప్లాటు ్లగా విడకొట్టి రిజిస్ట్రేషన్ చేసారంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి బుధవారం రాష్ట్ర రిజిస్ట్రేషన్ కమీషనర్ జనరల్‌కు, కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కొందరు బిఆర్ఎస్ నేతలు అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ, డి.టి.సి.బి. లే అవుట్లు లేకుండా ప్లాట్లుగా విభజించి, రిజిస్ట్రేషన్లు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికి అడ్డదారిలో అతిక్రమించి, అక్రమా ర్కులు సొమ్ము చేసుకుం టున్నారని కృష్ణారెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. హుజురాబాద్ రిజిస్ట్రర్ పరిధిలో గృహ నిర్మాణం కోసం నాలా కన్వర్షన్ చేయించుకుని, రిజిస్ట్రేషన్ అనుమతులు పొందవల్సి ఉంటుంది. ప్లాట్లుగా విభజించి, హుజురా బాద్‌లో సర్వే నెంబర్ 201/ఎ/2/1, సర్వే నెంబర్ 202/ఎ/2/1/1లలో 70 ప్లాట్లుగా విభజించి రిజిస్ట్రేషన్ లక్షల రూపాయలు దండుకుని చేసారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. శంకరపట్నం మండలంలో సర్వే నెంబర్లు 506/బి, 513/ఎ, 509లలో వంద ప్లాట్లుగా విభజించి రిజిస్ట్రేషన్లు చేసారని శకరపట్నంలో 507 సర్వే నెంబర్‌ను చట్టానికి విరుద్ధగా రిజిస్ట్రేషన్ చేసారని ఆయన పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణంలో నివేశస్థలానికి చెందిన డాక్యూమెంట్‌ను క్యాన్సల్ చేసి నిబంధ నలకు విరుద్దంగా తాటి పాముల ధనలక్ష్మి, సాయి చంద్ పేరుతో గిఫ్టు రిజిస్ట్రేషన్ చేయించగా, యుగేందర్ అనే వ్యక్తి చేసినటువంటి ఫిర్యాదు మేరకు హుజురాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెంబర్ 117/2003, ప్రకారంగా కేసు నమోదు చేయబడింది. అయినప్పటికి హుజురా బాద్ సబ్ రిజిస్ట్రర్ పలుకుబడిని ఉపయో గించి, రిజిస్ట్రేషన్లు జరప మని, నిబంధనల పేరుతో కొనుగోలు దారుల నుండి పెద్దమొత్తంలో బ్రోకర్ల ద్వారా సొమ్ము వసూలు చేసినట్లు కృష్ణారెడ్డి ఆధారా లతో ఫిర్యాదు చేసారు. హుజురాబాద్ పట్టణంలోని మరి కొన్ని భూములలో సర్వే నెంబర్ 311, 313, 316, 317, 319, 324 సర్వే నెంబర్‌లలో శంకరపట్నం మండలంలో 252/ఎ, 252/సి, 252-బి, 252-ఈ సర్వే నెంబర్‌లలో హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ ప్రోత్సా హంతో ఎలాంటి లే అవుట్లు లేకుండా అక్రమ రియల్ ఏస్టేట్ వ్యాపారం చేస్తున్నారని కృష్ణారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హుజురాబాద్ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కొట్లాది రూపాయల రిజిస్ట్రేషన్ దందాపై న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు.




## ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జి ఇంగిలే రామారావు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు జమ్మికుంట మండలంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జి ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధులు, తొలి, మలిదశ ఉద్యమ నాయకులు, మాజీ మంత్రి, మూడు తరాల ఉద్యమ నేత పోరాటాలనే ఉగ్గుపాలుగా జీవించిన వ్యక్తి తన ఇంటిని తెలంగాణ ఉద్యమం కోసం ధారపోసిన వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. తన ఆశయ సాధనలో బాపూజీ కలలుగన్న సామాజిక తెలంగాణ కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదె గుణసాగర్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ రమేష్, గొడిశాల పరమేష్, బండి మల్లేష్, రంజీత్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

**విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి.. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:

విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రంలోని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మండప నిర్వాహకులకు రూ. 5వేల చొప్పున విరాళాలు ఇచ్చి వారికి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ పట్టణంలో బైకుపై సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సిఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. పోలీస్, విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చుకోవాలని, వినాయక మండపాల నిర్వాహకు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాతవార్త:

కమలాపూర్ మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర సమరయోదుడు, దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను కమలాపూర్‌లో పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పద్మశాలి కులస్తులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను కొనసాగించారు. అనంతరం ఆయన సమజానికి, పద్మశాలి కులస్తుల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్ తరాలకు ఆయన సేవలు గుర్తిండిపోయేలా ముందుకు సాగుతామన్నారు. హన్మకొండలోని నేత భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌటం రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పద్మశాలి కులస్తులు ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు, కుల బాంధవులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## వీణవంక మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షునిగా అజయ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి అజయ్‌ని బుధ వారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి తెలిపారు. నాపై నమ్మ కంతో నియమించినందుకు యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని వీణవంక మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అజయ్ అన్నారు. నా నియామకానికి కృషి చేసిన పిసిసి సభ్యుడు భగవాన్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అనిత్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాములోరి హుండీ ఆదాయం 7,66,870 రూ॥లు



ప్రభాతవార్త, ఇల్లందకుంటః

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపును బుధవారం కరీంనగర్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ పి.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిపామని, గత 5 నెలల కాలానికి 20 హుండీల ద్వారా రూ.7,66,870 వచ్చాయని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. హుండీ లెక్కింపులో సహకరించిన శ్రీ లలితా మాతా సేవా సమితి మెట్టుపల్లి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది మోహన్, రాజయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడులో వినాయక మండప కమిటీలకు విరాళాల అందజేత

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామంలోని 16 వినాయక మండప కమిటీలకు రూ.80,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడి పంటలతో చల్లగా ఉండాలని ఆ దేవుడిని వెడుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరిఖనికి రాష్ట్ర మంత్రి కెటిఆర్ రాక

- వంద కోట్ల నిధులతో అభివృది, ఐటి పార్కు ప్రారంభం
- పేదలకు భూముల పట్టాల పంపిణీ
- దశాబ్ధి ప్రగతి సభను విజయవంతం చేయండి
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అక్టోబర్ 1వ తేదీన గోదావరిఖని పట్టణానికి వస్తున్నారని, ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. రామగుండం మున్సిపల్ కార ఒపరేషన్ పరిధిలో వంద కోట్ల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల నాయకత్వంతో అభివృద్ధిలో రామగుండం పరుగులు పెడుతుందని, రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి 100 కోట్ల నిధులు ఇండ్రస్టీయల్, ఐటి పార్కు, 100 కోట్ల అభివృద్ధి పనుల పైలాన్, కుర్సీ కం భూముల పట్టాలు మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన మంత్రి కెటిఆర్ హాజరయ్యే రామగుండం దశాబ్ధి ప్రగతి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. జులై నెలలో జరిగిన రామగుండం నవ నిర్మాణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మంత్రి కెటిఆర్ ఇచ్చిన మాటకు అనుగుణంగా రూ.100 కోట్ల నిధులకు సంబంధించి జీవోను విడుదల చేయడం ఆనం దంగా ఉందని అన్నారు. అంతేగాకుండా నియోజక వర్గ పరిధిలో సుమారుగా సిఎంఆర్ఎఫ్ రూ.200 కోటుల , డిఎంఎఫ్‌టి రూ.100 కోట్లు, పట్టణ ప్రగతి పల్లె ప్రగతిలో భాగంగా నిధులను మంజూరు చేశారని ఆయన అన్నారు. ఇందుకు అనుగునంగా అక్టోబర్ 1వ తేదీన స్థానిక జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ఏర్పాటు చేయనున్న రామగుండం దశాబ్ ధ ప్రగతి సభకు ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ హాజరవుతుండటంతో, స్థానిక ప్రజలందరూ సభలో పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలపాలని ఆయన అన్నారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో మంత్రి కెటిఆర్ సహకారంతో ఎన్నడూ లేని విధంగా రామగుండం అభివృద్ధి బాటలో దూసుకుపోతుందని అన్నారు. అంతేగాకుండా కార్మికుల సంక్షేమం కోసం 32శాతం లాభాల బోనస్‌కు కెసిఆర్ సహకరించారని ఆయన అన్నారు. దీంతోకార్మికుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసిందని అన్నారు. ఈ భారీ బహిరంగ సభలో ఐటి ఇండస్ట్రీయల్ పార్కు శంకుస్థాపన రూ.100 కోట్ల నిధులకు పైలాన్ ఏర్పాటు చేయడం, 50 ఏళ్లుగా రాయదండి పెద్దంపేట రైతులు ఎదురు చూస్తున్న కుర్సీ కమ్మీ భూముల పట్టాల పంపిణీ చేయడంతోపాటు గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నియోజక వర్గంలోని ప్రజలు సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేసున్నానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో గొప్ప పాలనను అందజేస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలు తమ మద్ధతును ప్రకటిస్తున్న ఎమ్మెల్యే తెలిపారు. సిఎం కెసిఆర్ సంక్షేమ పాలనకు నిదర్శనంగా ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభలో 60వేల మందితో నిర్వహించ తలపెట్టామని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుతోపాటు మున్సిపల్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్, టిబిజికెఎస్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

## బిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో సంస్థ గడించిన లాభాల్లో 32శాతం లాభాల వాటాను కార్మికులకు ప్రకటించినందకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను యూనియన్ నాయకులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్యలు బొకేలు అందజేసి కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో నాయకులు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు నూనె కొమురయ్యతోపాటు తదితరులున్నారు.

## ఫశాంతంగా జరిగిన గణేష్ నిమజ్జనం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం ఫ్రశాంతంగా గణేష్ నిమజ్జనం చేశారు. గత తొమ్మిది రోజుల నుండి ఆయా గ్రామాల్లోని ముఖ్య కూడలిలో గణేశ నవరాత్రులు జరిపి బుధవారము నిమజ్జనానికి గణేశ విగ్రహాలను వాహనాలపై ఊరేగిస్తూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు. స్త్రీలు కొబ్బరికాయలు కోడుతూ తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆయా గ్రామాలలో దగ్గరలో ఉన్న చెరువులు వాగులలో నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై శ్రీనివాస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు,ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు సుంకేనపెల్లి భూమయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు నిబద్ధత కలిగిన రాజకీయవేత్త,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సుంకే బుచ్చిరాములు,మార్త సత్య నారాయణ,సుంకే గంగయ్య, గాలిపెల్లి శ్రీనివాస్,సుంకెనపెల్లి ఆంజనేయులు, ఒడ్నల అంజయ్య, ఒడ్నల హరీష్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణ ఉద్యమకర్త కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, పద్మశాలి సంఘం నాయకులు వెంగల కృష్ణాహారి, బైరి విజయ్, లచ్చిరెడ్డి, అడ్డగట్ల పోశెట్టి, నడిగట్ల సత్యం, బండపల్లి మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఓదెల మండలం సానగొండ గ్రామానికి చెందిన కోదాటి తిరుపతిరావు, కోఆప్షన్ సభ్యుడు తిరుపతి,దుగ్యాల లక్ష్మణరావు,శ్రీరాముల స్వామి,రంగు ప్రసాద్,రవి,కామెడీ శ్రీనివాసరెడ్డి,వడ్లకొండ శ్రీనివాస్,అంగిడి శ్రీనివాసులు బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు శంకర్,కోదాటి సంపత్‌రావు,మెరుగు అశోక్,కుమార్, స్వామి,మనోహర్‌రావు,సుమన్ లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని వాడవాడలా వెలిసిన గణపతి నిమజ్జనం బుధవారం ప్రశాంతంగా నిర్వహించారు. తొమ్మిది రోజులుగా కొలువుదీరిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి గణేష్ విగ్రహాలను వాహనంలో ఊరేగిస్తూ గణపతి బప్పా మోరీయా అంటూ నినాదాలు చేస్తూ గ్రామ కూడల ద్వారా తీసుకెళ్తున్న వినాయకునికి మహిళలు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి వీడ్కోలు పలికారు. గ్రామాల్లో ఉన్న చెరువులో నిమజ్జనం పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జూలపల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపానికి విరాళం అందజేత

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపానికి తనవంతు సహాయంగా బేగంపేట ఎక్స్ రోడ్ వాస్తవ్యులు దొంతుల సాయికృష్ణ అండ్ బ్రదర్స్ 75000 విరాళం అందజేశారు.ఆలయ అభివృద్ధి కి సహకరించిన సాయికృష్ణ బ్రదర్స్ కి హృదయపూర్వక దన్యవాదాలు తెలుపుతూ,వారికి అమ్మవారి కృప ఎళ్ళవేళలా ఉండాలని ఆలయ కమిటి తరపున కోరినట్లు ఆలయకమిటీ చైర్మన్ కురిమిళ్ళ సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ చెరువులో నిర్వహించే గణేష్ నిమజ్జనాన్ని బుధవారం సాయంత్రమం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి గణేష్ నిమజ్జినాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జివిఆర్ మాట్లాడుతూ మానకొండూర్ చెరువులో నిర్వహించే గణేష్ నిమజనాన్ని మనాకొండూర్ గ్రామపంచాయతీ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులకు సూచించారు. గతంలో మానకొండూర్ చెరువులో నీళ్ల లేక ఎండిపోయిన పరిస్థితులను ప్రజలు చూశారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చెరువులు నీటితో ఎంతో అద్భుతంగా కలకలాడుతున్నాయని తెలిపారు. మానకొండూర్ చెరువును కోట్లాది రూపాయలతో ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై గణేషుడు ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రోడ్డ పృథ్వీరాజ్, మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, పిట్టల మధు, నెల్లి మురళి, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ధర్నా-రాస్తారోకో

## - మంత్రి ప్రారంభించి వెళ్లగానే రోడ్డెక్కిన లబ్దిదారులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పండుగ వాతావరణంలో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ప్రారంభించి వెళ్లగానే పలువురు లబ్దిదారులు అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ రోడ్డెక్కారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని పంచాయతీ, రెవెన్యూ కార్యాలయ ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి లబ్దిదారులు ఆందోళన నిర్వహించారు. అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై మండిపడ్డారు. అర్హులైన వారికి తక్షణం ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల జాబితాలో పేరు వచ్చిందని వేల రూపాయాలు పసూటు చేశారని పలువురు లబ్దిదారులు బాహాటంగా ఆరోపించారు. ఆందోనకు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ చేయగా మరిన్ని ఇండ్లు మిగులుతాయన్నారు. జాబితా లిస్టును ప్రదర్శించకుండా ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు. మంత్రి కెటిఆర్ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఇప్పటీవరకు అర్హులైన వారి జాబితాను ప్రదర్శిం చక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్న అనుమానాలు వ్యక్తంచేశారు.



తక్షణం అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. జరుగున్న సంఘటన వివరాలను ఫోన్ ద్వారా తహసీల్దార్‌కు వివరించారు. దాదాపు గంటకు పైబడి రోడ్డుపై ఆందోళన నిర్వహించడం ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి వారిని శాంతింప చేసి ఆందోళనను విరమింపచేశారు.

# ఈనెల 29న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుతారి రాజేంధర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో ఈనెల 29న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహాకారంతో చేపట్టే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుతారి రాజేంధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న పాతదాంరాజ్‌పల్లి గ్రామస్థులతో పాటు మల్లాపూర్ మండలంలోని ప్రజలందరూ ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైదాస్ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మామిడాల గంగాధర్, క్లబ్ సభ్యులు సుతారి రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెకు మాజీ ఎంపీ మద్దతు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అంగన్‌వాడీ వర్కర్లు చేపడుతున్న సమ్మె న్యాయమైదని, తమ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె బుధవారానికి 17 రోజులకు చేరింది. ఈమేరకు రాథోడ్ రమేశ్ అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న ఉద్యోగులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అర్క పుష్పలత, ఎంపీటీసీలు బీజేపీ మండల అధ్యక్షులు ఆరెల్లి రాజలింగు, ఉపాధ్యక్షులు రాథోడ్ భీంరావు, బీజేపీ నాయకులు రాజవర్ధన్, దిలీప్ మోరే పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించ జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్ బాపూజి జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మితో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాలలో తెలంగాణ సాధనకు కృషిచేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజి విద్యావేతగా అందరూ చదువుకోవాలని పోరాడాలని, బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారి రమాదేవి, పద్మశాలీ కుల సంఘం నాయకులు మల్లయ్యా, దాసరి మల్లయ్యా, గుండ శంకర్, నల్ల కనకయ్యా, సామల రాజయ్యా, కోమలపల్లి లింగయ్యా, అశోక్, మహిళా నాయకులు పుష్ప, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో వినాయక నిమజ్జనోత్సవం

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో బుధవారం వినాయక నిమజ్జనోత్సవం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద గత రెండు రోజులుగా గ్రామంలో పెద్ద ఎత్తున్న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ జైనథ్ గ్రామంలో పలు వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం సమీప వాగులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. జైనథ్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జైనథ్ మండల ఎస్సై కె పురుషోత్తం ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# చొప్పదండి వార్త

# బిఆర్ఎస్ నుండి హస్తం గూటికి చేరిక

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు యువత పెద్ద ఎత్తున కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కవ్వంపల్లి సత్యనారాయణ వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత తొమ్మదిన్నర సంవత్సరాల నుండి ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పడానికి యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మానకొండూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగిరెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, ఉపాద్యక్షులు తమ్మనవేణీ రాములు, ఎస్ ఎల్ గౌడ్, ఎలుక రాజు, మామిడి అనిల్ కమార్ తదితరులుపాల్గోన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



ఐటీ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జగిత్యాల పట్టణంలో 4 కోట్లతో నూతనంగా నిర్మించిన సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను, ఇతర అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అక్టోబర్ మొదటి వారంలో రానున్న నేపథ్యంలో మార్కెట్‌లో పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సమిండ్ల వాణిశ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ కంకణాల లింగన్న, యూత్ అధ్యక్షుడు గిరి, కూతురు శేఖర్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ముత్తారం మండలంలో గణనాథుని నిమజ్జన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథులను నెలకొల్పగా, తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్నాడు. చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అలంకరించిన వాహనంలో ఎక్కించి, గ్రామాల్లో పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాన్సులు, సౌండ్లతో సందడి వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు గట్టి పోలీస్ బందోబస్తు కల్పించారు.

# వెళ్లి రావయ్యా... మళ్లీ రావయ్యా... గణేషా





**- గోదావరిఖనిలో ఘనంగా నిమజ్జన వేడుకలు**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జన వేడుకలు బుధవారం గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. నిమజ్జన వేడుకలతో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతమంతా మారుమోగింది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఈ సారి వందల సంఖ్యలో గణనాథులను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతీ సారి లాగే ఈ సారి కూడా గోదావరిలో నిమజ్జన ఏర్పాట్లు చేశారు. అయితే తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథులకు చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కూర్చొబెట్టి ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుల్లు, సౌండ్ల మధ్య ఊరేగింపును కొనసాగించారు. కోలాటాలు, డ్యాన్స్‌లతో నిమజ్జన వేడుకలతో సందడి నెలకొంది. గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద స్వాగత ద్వారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ గణనాథులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి నేరుగా నిమజ్జనంకు తరలించారు. గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావు, ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వెళ్లి రావయా య... మళ్లీ రావయ్యా... అంటూ గణనాథులను నిమజ్జనం చేశారు.

# హత్యలతో హడలెత్తుతున్న చందుర్తి మండలం

**- ప్రశాంతత గ్రామాల్లో నేడు భయంకర పరిస్థితులు**

*చందుర్తి, ప్రభాతవార్త.*





రాజన్న సిరిసిల్ల జిల్లాలో చందుర్తి మండలం అంటే భయపడే పరిస్థితి నెలకొంది. ప్రశాంతంగా ఉన్న పల్లెలు... హత్యలతో హడలెత్తిపోతున్నాయి. ముఖ్యంగా భూ కక్షలు, అక్రమ సంబంధాలతో హత్యలు పెరిగిపోతున్నాయి. మండలంలో జోగాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో హత్యలు జరుగుతుండగా, ఇప్పుడు ఈ పరిస్థితి ఇతర గ్రామాలకు వర్తిస్తుంది. మండలంలో మల్యాల గ్రామానికి చెందిన పడిగెల నరేష్ అనే యువకుడు అక్రమ సంబంధం నేపథ్యంలో దారుణ హత్యకు గురయ్యాడు. అలాగే జోగాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి లింగవ్వ, గొల్లపల్లి శంకర్ గౌడ్, వట్టెంల కనకయ్యలు కూడా భూ సమస్యలతోనే హత్యలకు గురయ్యారు. ఇది ఇలా ఉండగా, నర్సింగాపూర్ గ్రామంలో బైరగోని తిరుపతి, మెరుపుల హరీష్ హత్యలకు గురయ్యారు. అలాగే రుద్రంగి గ్రామానికి చెందిన రాణవేణి గణేష్, నర్సింగాపూర్ గ్రామంలో హత్యకు గురయ్యాడు. అలాగే చందుర్తి మండల కంప్రదంలో బుధవారం పులి గంగారాం అనే వ్యక్తిని ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలు హత్యలతో హడలెత్తిపోతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ యువత పెడదారి పడుతూ చెడు వ్యసనాలకు లోనై హత్యలు చేస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసులు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి హింసాత్మక సంఘటన జరగకుండా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మెగా శిబిరానికి విస్తృత ఏర్పాట్లు

**- ఏడు వేలకు పైగా రిజిస్ట్రేషన్లు**

**- పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసేందుకు పెద్దపల్లి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎసిపి ఎడ్ల మహేష్ తెలిపారు. బుధవారం ఐటిఐ మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్ముడి జయంతి అయిన అక్టోబర్ 2వ తేదీన రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని అన్నారు. 21 జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీల సహకారంతో ప్రధాన శిబిరం నిర్వహిస్తున్నామని, రక్తదానం చేసేందుకు ఇప్పటికే సబ్ డివిజన్ పరిధిలోని యువతీ యువకులు 7వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. 6006 యూనిట్ల రక్తదానం ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. యువ, యువకులు పెద్ద ఎత్తున మెగా శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు అనిల్, జగదీష్, ఎస్ఐలు మహేందర్, మల్లేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**మూడవ రోజుకు చేరిన ఆశాల సమ్మె**

*కట్టంగూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకొరకు మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యా లయం ఎదుట ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెను ఉద్దేశించి ఆశా వర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు తవిటి వెంకటమ్మ, మండలశాఖ అధ్యక్షురాలు చౌగోని ధనలక్ష్మిలు మాట్లాడుతూ తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఏండ్లకు ఏండ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ తాము సేవలందిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరి సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, రైతు సంఘం మండల అధ్యక్షులు ఊట్కూరి యాదయ్యలు తమ సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో ఆశా వర్కర్లు భూపతి రేణుక, ఐతగోని విజయలక్ష్మి, గడగోజు సుజాత, పార్వతమ్మ, గాజుల శ్రీదేవి, రేణుక, అనిత, అబ్బగోని సంతోష,శోభ,మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడలో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

*వేములవాడ, ప్రభాతవార్త.*



వేములవాడ పట్టణంలో బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాలను జరుపుకున్నారు. గుడి చెరువులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలోగణనాథులను నిమజ్జనం చేశారు. పది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడిలో కొలువు దీరారు. నిమజ్జనానికి తరలి వస్తున్న గణనాథుల ఊరేగింపును చూడటానికి పట్టణ ప్రజలు రోడ్లకు ఇరువైపులా బారులు తీరారు. వేములవాడ పట్టణంలో మొత్తం 200కి పైగా ఊరేగింపుగా వెళ్తున్న వినాయక విగ్రహాలను చూసి భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, ఇతర శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉదయం నుంచే చిన్న చన్ని గణపతులను నిమజ్జనం చేశారు. భారీ వినాయకులు మాత్రం సాయంత్రం 7గంటల తర్వాత ఒక్కొక్కటిగా నిమజ్జనానికి బయలు దేరారు. రాత్రి పది గంటల వరకు 60 శాతం నిమజ్జనం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. వేకువజాము వరకు నిమజ్జనం కొనసాగింది. ఎక్కడ ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరగడంతో పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డప్పు చప్పుల్ల మధ్య గణేష్ నిమజ్జనాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పుర వీధుల గుండా ఊరేగిన విఘ్నేశ్వరుడికి భక్తులు మంగళహారతులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువుల్లో గణేష్‌ను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధర్మపురి వార్త

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో చింతకుంట విజయరమణ రావు నివాసంలో శానగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోదాటి తిరుపతి రావు ( కో ఆప్షన్ సభ్యులు), నాంద్ర తిరుపతి ( మాజీ వార్డు సభ్యులు, బిసి సంఘం అధ్యక్షులు), దుగ్యాల లక్ష్మణ్ రావు, శ్రీరాముల స్వామి, రంగు ప్రసాద్ ( గౌడ సంఘం సభ్యులు), బీనవేని రవి, కామిడి శ్రీనివాస్ రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, అంగిడి శ్రీనివాస్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు శంకర్, కోదాటి సంపత్ రావు, మేర్గ అశోక్, బీనవేని కుమారస్వామి, కోదాటి మనోహార్ రావు, ఆరెల్లి సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లో నీటి వసతికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం నూకపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో లబ్ధిదారులు నీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నందున ఇక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి పైప్ లైన్ ద్వారా నీటి వసతి కల్పించేందుకు గాను రూ. 38 లక్షలతో నిర్మించతలపెట్టిన పనులను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులకు నీటి సమస్య తలెత్తకుండా పనులను జాప్యం కాకుండా వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు



మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సాగర రావు, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివకుమార్, నాయకులు పొన్నం మల్లేశం, మారంపల్లి నారాయణ, జోగినిపల్లి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్ పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా దాసరి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఓదెల, ప్రభాత వార్త:**

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా దాసరి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఓదెల మండల కేంద్రంలో యూత్ గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు యువత అందరూ గడప గడపకు తీసుకెళ్ళి ఇంటి ఇంటి ప్రచారం చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి నేతృత్వంలో పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తుందని, గ్రామాలలో మౌళిక వసతులు మెరుగుపడ్డాయని అన్నారు. సిఎం కేసీఆర్ నిండు అసెంబ్లీలో హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఇంటి ఇంటికి 5 పండ్ల మొక్కలు పంపిణీ చేపట్టినందుకు గాను పెద్దపల్లి నియోజకవర్గానికి హరిత మిత్ర అవార్డు ప్రకటించి 10 కోట్ల రూపాయాలు ప్రకటించి అసెంబ్లీలో మంత్రులు,



ఎమ్మెల్యేలు అభినందించారని అన్నారు. పెద్దపల్లి ప్రజలు, యువత దాసరి మనోహార్ రెడ్డిని హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు మహేష్, మ్యాకల శివ కుమార్, పులుగు కృష్ణరెడ్డి, అరెల్లి కుమార్, ఆళ్ళ మనోహార్ రెడ్డి, బొమ్మక నరేష్, పూసల సుమన్, శేఖర్, పిట్టల అరుణ్ కుమార్, దొడ్డిపల్లి కుమార్, ఓదెల బాలకృష్ణ, మణికంఠ, రమేష్, మహేష్, శ్రీకాంత్, కళ్యాణ్, ప్రశాంత్, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు

**రుద్రంగి, ప్రభాత వార్త:**

రుద్రంగి మండల కేంద్రంలో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు వినాయక మండపాల వద్ద బొజ్జ గణపయ్యకు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని రెడ్డిస్ యూత్ పాటు పలు యూత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎంపిపి గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నాయకులు, నిర్వాహకులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యూత్ సభ్యులు గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా గణపయ్యను కోరుకున్నారన్నారు. మండల కేంద్రంలో ఎంపిటిసి మంచె లావణ్య రాజేశం



దంపతులు మహలక్ష్మి యూత్ సభ్యులకు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మనోహార్, రాజేశం, కొమురె శంకర్, చెప్యాల గణేష్, కేసిరెడ్డి నర్స రెడ్డి, కాదాసు లక్ష్మణ్, రాములు, దుబ్బ రవి, చెలుకల తిరుపతి, సామ మోహన్, దేవేందర్, పాల నర్సయ్య, యూత్ సభ్యులు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ నేతృత్వంలో గణపతులకు విరాళాలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో గణపతి నవరాత్రులలో భాగంగా కొలువుదీరిన 11 గణపతులకు ప్రభుత్వ విప్, హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి నేతృత్వంలో బుధవారం ఉత్సవ కమిటి సభ్యులకు మండపానికి 5వేలను గ్రామ సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపిపి



రాయిశెట్టి లత శ్రీనివాస్ లతో గ్రామ బిఆర్ఎస్ నేతలు అందజేశారు.

## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు

**మల్యాల, ప్రభాత వార్త:**



వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో బుధవారం వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా మండప నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదానాలను నిర్వహించారు. సైనికదళ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి రవితేజ శ్రీనివాస్, సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం నిర్వహించగా కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు రాజేశ్వర రెడ్డి, విండో డైరెక్టర్లు కాటేపల్లి శ్రీనివాస్, బట్టు విజయ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆసం శివ కుమార్ పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ ఆలయ ఆవరణతో పాటు బ్లాక్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ మాట్లాడుతూ..... మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద గల బైపాస్ రోడ్డు మూల మలుపు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నెలకొల్పేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు బొడ గోవర్ధన్, ముల్క మల్లయ్య, తాటిపాముల రాజేందర్, కస్తూరి విశ్వనాథం, బాలే హనుమాండ్లు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందిన రైతులకు రూ. 27.66 లక్షల రుణాల పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:**



రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్తగా స్వల్పకాలిక పంట రుణాలను అందజేస్తున్నట్లు మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి తెలిపారు. బుధవారం సింగిల్ విండో పరిధిలోని సర్వాపూర్, బలవంతపూర్, ముత్యంపేట, మల్యాల, తాటిపల్లి గ్రామాలకు చెందిన 30 మంది రైతులకు 27 లక్షల 66వేల విలువ గల స్వల్పకాలిక పంట రుణాల చెక్కులను ఆయన రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, తాటిపాముల జగదీశ్వర్, యల్లా అనంత రెడ్డి, నగేష్ పాల్గొన్నారు.

# మంథనిలో వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

## గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు

మంథని - ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా తొమ్మిరోజుల పాటు పూజలందుకున్న గణపతి దేవున్ని బుధవారం భక్తులు మేళతాళాలు, భజనలు, డ్యాన్స్‌ల నేపథ్యంలో గోదావరినదిలో నిమజ్జనం చేశారు. బుధవారం మధ్యాహ్నం నుండి వినాయకుల్ని భక్తులు గోదావరినదిలో నిమజ్జనం చేశారు. దీనిలో భాగంగా గోదావరినది వద్ద ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా పోలీసులు,, మున్సిపల్ అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మంథని పట్టణం నుండే కాకుండా మండలంలలోని వివిధ ప్రాంతాల నుండి వినాయకులను భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. గోదావరి తీరంలో నిమజ్జన సమయంలో ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉండేందుకు గాను అధికారులు ప్రత్యేకంగా క్రేన్‌ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, సిఐ సతీష్, ఎస్సై కిరణ్ ముందు జాగ్రత్తగా అన్ని రక్షణ చర్యలు తీసుకున్నారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా మంథని పట్టణంలో పండుగ వాతావర్ణం ఏర్పడింది. పట్టణంలోని గాంధీచౌక్, పెంజరుకట్ట, విశ్వ బ్రాహ్మణవీధి, రావులచెరువుకట్ట, ఆర్యవైశ్యసంఘం , సుభాష్ నగర్, స్వర్ణకార సంఘం, రెడ్డి సంఘంతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఘనంగా భక్తి శ్రద్దలతో నిమజ్జనం చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గణేష్

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సెక్యూరిటి గార్డులకు 5నెలల నుండి వేతనాలు రావటం లేదని వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆసుపత్రి ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు బూడిద గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు 5నెలల నుండి వేతనాలురావటం లేదని దీనితో వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. జీతాలు రాకపోవటంతో పండుగపూట కార్మికులు ఆర్థాకలితో అలమటిస్తు విదులకు హాజరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెలనెల వేతనాలు చెల్లించకపోవటంతో వారు అప్పుల పాలవుతున్నారని దీనితో వారి కుటుంభాలు చిన్నాబిన్నం అవుతున్నాయని ఆయన అన్నారు. బంగారు తెలంగాణలో పారిశుధ్య కార్మికులు బజారున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైన స్పందించి వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఒదమ్మ, పద్మ, ప్రమీల, లక్ష్మి, శ్రీకాంత్, చంద్రయ్య, శ్రావణ్, శ్రీను, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ పోరాట నాయకుడు సామాజిక వేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మరువలేనివని వారు అన్నారు. దేశంలో బాపూజీ అనే గౌరవం దక్కిన రెండవ వ్యక్తిగా ఆయన నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాదనకోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాం గ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ అద్యక్షుడుపోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, నాయకులు గోటికార్ కిషన్, పర్శవేన మోహన్‌యాదవ్, భండారి ప్రసాద్, చిదురాల దామోదర్‌రెడ్డి, అయిలి శ్రీనివాస్, చంద్రు రాజమల్లు, నరెడ్ల కిరణ్, ఐటిపాముల సదానందం, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హీ సేవా లో పాల్గొన్న ఎంపిడివో సత్తయ్య

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో స్వచ్ఛత హీ సేవా - 2023 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో గల మానేరు నది ఒడ్డున గ్రామ సర్పంచ్ తిప్పరపు చిరంజీవి ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించి అలాగే శ్రమదానంలో భాగంగా నదిఒడ్డున వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ వాజీద్, సూపరిండెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి తాళ్ళపల్లి నవ్య, అంగన్‌వాడీ టీచర్స్, సిబ్బంది, ఐకెపి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

మండల కేంద్రమైన కమాన్‌పూర్‌లో బుధవారం ప్రముఖ సామాజికవేత్త మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కమాన్‌పూర్ గ్రా మ పంచాయతీ కార్యా లయ ంలో కొండా లక్ష్మణ్ బాప ్రాజీ జయంతి వేడుకలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పి ంచారు. అనంతరం మాట్లా డుతూ కొండా లక్ష్మణ్‌బాపూజీ అందరికి ఆదర్శప్రాయుడని ఆయన ఆశయ సాధనకోసం అందరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి, సర ్పంచ్ నీలం సరిత, ఎంపిటిసి బోనాల వెంకటస్వామి, ఎంపివో లావణ్య, సిద్దపల్లి పంచాయతీ కార్యదర్శి వికాస్, టైపిస్టు సుజాత, సివో రమ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మంథని వార్త

## మంథనిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



బడుగు బలహన వర్గాల నాయకుడు ప్రముఖ సామాజిక వేత్త మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ఆద్వర్యంలో పూలదండలు వేసి నివాళులు ఆరి ్పంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాదనకోసం తమ పదవులను వదులకుని ఉద్యమం చేసిన మలిదశ నాయకుడని ఆయన ఆశయ సాదనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వికె రవి, బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

### ఆర్‌డివో కార్యాలయంలో..

కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులు అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి తూము రవిందర్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ రకాల ఫలహారాలతో వినాయకుని నివేదన

మంథని - ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం మహిళల ఆధ్వర ్యంలో వివిధ రకాల ఫలహారాలతో గణపతికి నైవేప్యం పెట్టారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భజనలు చేశారు. తొమ్మిరోజుల నుండి వివిధ రకాల పూజలు చేసిన భక్తులు చివరిరోజు నిమజ్జనానికి తరలివెలుతున్న సమయంలో పలురకాల ఫలహారాలతో స్వామివారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్ వికె రవి, కొమురోజు శ్రీనివాస్, కజ ్జం శంకర్, రేపాల ఉమాదేవి, వడ్లకొండ జ్యోతి, కొమురోజు రమ్య, కొమురోజు హారిత గుడిమల్ల సునిత, ఒల్లాల జ్యోతి, కొమురోజు రమ, సిరిపురం సరిత, కజ్జం సంధ్య, ఒడ్నాల మల్లిక, పెండ్యాల అనిత తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు నూతన ఆహార పరిశ్రమలు, అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు, వాణిజ్య యూనిట్ల ఏర్పాటుకు సహకరించాలి

- పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- బ్యాంకర్లతో డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలని, ప్రాధాన్యత క్రమంలో వివిధ వర్గాలకు ప్రణాళికబద్ధంగా నూతన రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి బ్యాంకర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణ మాఫీ అమలులో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 71.87శాతం రైతలుకు లబ్ధి చేకూరిందని అన్నారు. బ్యాంకర్లు నూతన ఆహార పరిశ్రమల ఏర్పాటు, అగ్రి పాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు గల అవకాశాలను క్షేత్ర స్థాయిలో వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకొని అవగాహన కల్పించాలని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ కింద వ్యవసాయ అనుబంధ రంగాలైన పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ పరిధిలో నూతన యూనిట్ల ఏర్పాటుకు గల అవకాశాలను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలటో వివరించాలని సూచించారు. స్వయం ఉపాధి కింద ఎస్సీ కార్పొరేషన్ కింద ప్రభుత్వం సబ్సిడీ సొమ్ము విడుదల చేసినప్పటికీ 58 యూనిట్లు గ్రౌండింగ్ కాలేదని, వీటిపై యూనిట్ల వారీగా సమీక్ష నిర్వహించి, నివేదిక సమర్పించాలని అన్నారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని సూచించారు. ప్రధాన మంత్రి స్వానిధి పథకం కింద చిరు వ్యాపారులకు అందించిన రుణాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. అనంతరం 2023-24కు సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక వివరాల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మెనేజర్ సిహెచ్.వెంకటేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, వివిధ బ్యాంక్ మెనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ

- జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిరంకుశ నిజం వ్యతిరేక,తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.బుధవారం రోజున సమీకృత జిల్లా అధికారుల సముదాయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దివాకర్‌తో కలిసి ఆయన చిత్రానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిబద్ధత కలిగిన రాజకీయవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ అని,తెలంగాణ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని ఆమె తెలిపారు.రాష్ట్ర చేనేత సహకార సంఘానికి కూడా ఎంతో కృషి చేసారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.సమైక్య వాదులతో పాటు ఉభయులకు న్యాయం జరగాలని కోరుకునే సమాజికవేత్త సాంబశివరావు లాంటి ఎందరినో ఆహ్వానించి తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలంటూ శాంతి చర్చలు జరిపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి,వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు.ఉద్యమకారుడిగా ప్రజాస్వామికవాదిగా,పీడిత ప్రజల పక్షపాతిగా,నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పలు పార్శ్వాలతో కూడిన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా,ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ,జిల్లా పౌరసంబంధాల అధికారి యన్.భీమ్‌కుమార్,కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతరావు,సీనియర్ సిటిజన్ హరి అశోక్‌కుమార్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్ఞనోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకని ఈనెల 28న జరుగు నిమార్జనికి సిరిసిల్ల పట్టణంలోని మానేరు నది తీరంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో మానేరు నది తీరంలో ఏర్పాటు చేసిన నిమార్జన ప్రదేశాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.నిమజ్ఞనం ప్రాంతలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా క్రేన్లు,బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పటిష్టబందోబస్తుతో పాటు సమయాన్ని పాటిస్తూ మండపాల నిర్వహకులు గణేష్ విగ్రహాల నిమజ్ఞనం చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటు ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా నిమజ్ఞనం శోభాయత్ర నిమజ్ఞనం జరిగే విధంగా ప్రతి ఒక్కరు జిల్లా యంత్రాంగంతో సహకరించాలని కోరారు.పోలీస్ సూచనలు పాటించాలని అన్నారు. ఈ పరిశీలినలో సిఐ ఉపేందర్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలుకై సన్నద్ధం కావాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** రాబోయే మార్కెటింగ్ సీజన్‌లో జిల్లాలో పండిన పత్తి మద్ధతు ధరపై కొనుగోలుకై అధికారులు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ రెడ్డి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి విశ్వేశ్వర్, జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆరెడ్డి, సిసిఐ అధికారులు, జిన్నింగ్ ఓనర్స్ తితరులున్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 57వేల 550 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, సుమారు 5లక్షల 30వేల కింట్లా పత్తి కొనుగోలకై రావచ్చని వ్యవసాయ శాఖ అంఛనా వేసి నివేదిక సమర్పించిందని తెలిపారు. పత్తి కొనుగోళ్ల రవానా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

## లక్ష్మణ్ బాపూజి సేవలు చిరస్మరణీయం

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** అచార్య కొండ లక్ష్మణన బాపూజి సేవలు చిరస్మరణీయమని అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.బుధవారం లక్ష్మణ్ బాపూజి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో చిత్రపటానికి ఎస్పి అఖిల్ మహాజన్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బాపూజి అశయల మేరకు వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. దేశ స్వాతంత్ర్యద్యమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పటులో అలుపెరగని పోరాటం చేసి నాయకుడు అని అన్నారు. తోలి,మలి దశలో తెలంగాణ సాధనలో ఎంతో కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.



## కొండ లక్ష్మణ్ బాపూజికి ఘన నివాళి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** అచార్య కొండ లక్ష్మణ్ బాపుజి జయంతి సందర్భంగా పట్టణంలోని కొండ లక్ష్మణ్ బాపుజి జంక్షన్‌లోని విగ్రహానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ,అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, సెస్ చైర్మన్ చిక్కల రామరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ, పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.స్వాతంత్రోద్యమ సాధనలో తెలంగాణ సాయిధ రైతంగ పోరాట కాలంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండ లక్ష్మణ్ చేసిన కృషి నిస్వార్ధ సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మంచె శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బై... బై... గణేషా...

- ఘనంగా గణనాథుల నిమజ్జన వేడుకలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జన వేడుకలు బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో వందల సంఖ్యలో ఈ సారిగ గణనాథులను ఏర్పాటు చేశారు. ఈ మేరకుబుధవారం నాడు నిమజ్జనం సందర్భంగా ఉదయం నుంచే స్థానిక పెద్దపల్లి ఎల్లమ్మ చెరువుతోపాటు పలు ఏరియాల్లో చెరువుల్లో నిమజ్జన కార్యమ్రాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి ఎడ్ల మహేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు కల్పించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక వాహనంలో వినాయకులను ఉంచి, పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పులు, డ్యాన్సుల నడుమ స్వామివారి ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. కాగా పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను కల్ట్టెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ కలిసి పరిశీలించారు. స్వాగతం ద్వారా వద్ద కలెక్టర్, ఎమ్మెల్యే, డిసిపితోపాటు పలువురు ప్రముఖులు నిమజ్జనంకు తరలివెళ్తున్న గణనాథులకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జనానికి తరలించారు. బై... బై... గణేషా... మళ్లీ రా అంటూ గణేష్ నిమజ్జనాన్ని ప్రజలు చేపట్టారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడే మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం కల్యాణ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

